


Truth of News
PRGI Reg No: APTEL/26/A4781

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్




అన్నమయ్య జిల్లా | సంపుటి: 03 | సంచిక : 24 | బుధవారం 02 సెప్టెంబర్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## ఉగ్రవాదంపై ఒక్కటవ్వాలి



- 'టెర్రర్ ఎకోసిస్టమ్'ను కూల్చేద్దాం
- ద్వంద్వ ప్రమాణాలకు చోటే లేదు
- భద్రతే ఎస్‌సీవో మూలస్తంభం
- చర్చలు, దౌత్యంతోనే యుద్ధాలకు ముగింపు
- ఎస్‌సీవో శిఖరాగ్ర సమావేశంలో భారత ప్రధాని మోదీ పిలుపు

బిష్కెక్– సూర్య వాస్తవం

ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలు ఏకతాటిపైకి వచ్చి నిర్ణయాత్మకంగా పోరాడాలని భారత ప్రధా ని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఉగ్రవాదాన్ని వ్యూహాత్మక సాధనంగా ఉపయోగించే దేశాలకు, దానికి ఆశ్రయం, మద్దతు ఇచ్చేవారికి అంతర్జాతీయ సమాజం గట్టి సందేశం ఇవ్వాలని కోరారు. ఉగ్రవాదానికి నిధులు, నియామకాలు, తీవ్రవాద భావజాల వ్యాప్తి, సురక్షిత స్థావరాలు.. ఇలా దాని వెనుక ఉన్న మొత్తం ఎకోసిస్టమ్‌ను కూల్చివేయాల్సిన

- మిగతా 2లో..

## ప్రధానిగా రాహుల్‌కే టీవీకే మద్దతు



- కాంగ్రెస్ నేత తారాహై కత్బర్ట్
- విభేదాలు ఊహాగానాలే
- సీఎం విజయ్ పనితీరు భేష్
- రాహులే ప్రధాని అభ్యర్థి: ఎండీఎంకే నేత వైకో

బెంగళూరు– సూర్య వాస్తవం

ప్రధాని అభ్యర్థి విషయంలో టీవీకే పార్టీ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి మద్దతు తెలియజేస్తుందని తమిళనాడు కాంగ్రెస్ శాసన సభా పక్ష నాయకురాలు తారాహై కత్బర్ట్ తెలిపారు. ఇండియా టూడే 'మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వే' గురించి మంగళవారం విలేకరులు అడిగిన

- మిగతా 2లో..



## విద్యార్థులపై కేసులు కొట్టివేత

- నీట్ నిరసనలపై సుప్రీంకోర్టు తీర్పు
- హింస, ఆస్తి నష్టం కేసులపై దర్యాప్తు కొనసాగించాలి
- ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించండి
- విద్యార్థుల విజయమన్న అభిజీత్ దీప్కే

2



## సెప్టెంబర్ 5న నిరసనలు రద్దు: సీజేపీ

హైదరాబాద్– సూర్య వాస్తవం

కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఢిల్లీలో సెప్టెంబర్ 5న తలపెట్టిన నిరసనను రద్దు చేసుకుంది. ఈ మేరకు సీజేపీకి చెందిన సౌరవ్ దాస్ సుప్రీంకోర్టు ముందు హాజరై, నిరసనకారులపై ఉన్న కేసులను ఉపసంహరించుకోవడానికి కేంద్రం

- మిగతా 2లో..

# వెయ్యి దాటిన నేపాల్ మృతులు

- 4,400 మంది గల్లంతు
- సొరంగంలో 900మంది కార్మికులు.. కొనసాగుతున్న సహాయక చర్యలు
- నువాకోట్‌లో కుళ్లిన స్థితిలో 23 మృతదేహాలు
- వ్యాధులు ప్రబలే ప్రమాదం: యూఎన్‌వో హెచ్చరిక
- త్రిభువన్ త్రిశూలి పాఠశాల నిర్మాణానికి భారత్ హామీ
- మళ్లీ వరద హెచ్చరికలతో భయం భయం



ఖాట్మాండు– సూర్య వాస్తవం

నేపాల్ వరదల్లో మృతి చెందిన వారి సంఖ్య రోజురోజుకు భారీగా పెరుగుతోంది. వరద విధ్వంసానికి మంగళవారం నాటికి వారం రోజులైంది. మృతుల సంఖ్య 1003కి పెరగగా, గల్లంతైన వారి సంఖ్య 4,400గా గణాంకాల ద్వారా వెల్లడవుతుంది. మరోమా రు ఏడు జిల్లాలకు వరద హెచ్చరికలను అధికారులు జారీ చేశారు. రసువా, నువాకోట్, ధాడింగ్, గోర్ఖా, తనాహున్, నవల్పరాసి, చి త్వాన్ జిల్లాల్లోని నదుల వెంబడి ఉన్న ప్రాం తాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మరోవైపు త్రిశూలి నది పరివాహక ప్రా ంతంలోని జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగంలో చిక్కుకున్న 900మంది కార్మికులను రక్షించేందుకు సహాయ బృందాలు తీవ్రంగా శ్రమిస్తుండగా, బురద భారీగా మేటలు వే యడంతో సొరంగంలోకి వెళ్లేందుకు సహాయక దళాలకు ప్రతిబంధకాలు ఎదురవుతు న్నాయి. సొరంగంలో ఆక్సిజన్ స్థాయి తగ్గిపోవడంతో కార్మికులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్య క్తం చేస్తున్నారు.

ఇప్పటికే బాధితులను రక్షించేందుకు కొండ ప్రాంతంలో చిన్నపాటి పే లుడు జరిపి ఆ ప్రాంతం నుంచి ఆక్సిజన్‌ను పంపింగ్ చేస్తు న్నారు. అప్పర్ త్రిశూలి ప్రాజె క్టు నుంచి వారం రోజుల్లో 250 మందిని కా పాడగా, మరో 42 మంది కార్మికుల కోసం గాలింపు కొనసాగుతుంది. మరోవైపు మృతదేహాలను భద్రపరిచేందుకు

- మిగతా 2లో..



## స్వదేశీకే ప్రాధాన్యమివ్వండి

- విదేశీ ప్రయాణాలు తగ్గించుకోవాలి
- అనవసర బంగారం కొనొద్దు
- ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు
- భారత్ 7.8% వృద్ధిపై హర్షం

ఢిల్లీ – సూర్య వాస్తవం

అంతర్జాతీయంగా యుద్ధాలు, సంక్షోభాలు, సరఫ రా గొలుసుల్లో అంతరాయాలు కొనసాగుతున్నప్ప టికీ భారత ఆర్థిక వ్యవస్థ 7.8 శాతంవృద్ధిని నమోదు చేయడంపై ప్రధాని నరేంద్ర మోదీ (ాతీఱఎవ వీఱఅఱర్‌వతీ చ్మీతీవఅసతీు వీశీసఱ) హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (ఏప్రిల్–జూన్) నమోదైన ఈ వృద్ధి ప్రజల సంకల్పం, కష్టానికి నిదర్శనమని పేర్కొన్నా రు. రిజర్వ్ బ్యాం క్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే అధికంగా వృద్ధి నమోదవడం దేశ ఆర్థిక బలానికి సంకేతమన్నారు. అదే సమయం లో ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రజలు తమ వినియోగ అలవాట్లలో మార్పులు తీసుకురావాలని సూచించారు. స్థానికంగా తయారైన వస్తువులు, సే...ం

- మిగతా 2లో..

## బటన్ నొక్కడం కాదు..
## ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇస్తున్నాం

- మొగల్తూరులో చంద్రబాబు సభ
- పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడి
- మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, డ్వాక్రా సంఘాలకు ప్రోత్సాహం అందిస్తామని హామీ
- నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే తన ఆశయమని స్పష్టీకరణ
- పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా

అమరావతి – సూర్య వాస్తవం

"గత పాలకులు బటన్ నొక్కి చేతులు దులుపుకొన్నారు, రోడ్ల నిండా గుంతలు పెట్టారు. కానీ మేం అలా కాదు.. ప్రతి అవ్వాతాత ఇంటికి వచ్చి వారికి గౌరవంగా పెన్షన్ అందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు సూత్రాలతో ముందుకు సాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గంలోని మొగల్తూరులో మంగళవారం నిర్వహించిన 'పేదల సేవలో ప్రజా వేదిక' కార్యక్రమంలో భాగంగా

- మిగతా 2లో..



## హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు..
## ఇక ఇక్కడే గ్లోబల్ విద్య!

- హైదరాబాద్‌లో లండన్, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీల క్యాంపస్‌లు
- భారత్‌లో తొలిసారిగా హైదరాబాద్‌లోనే వాటి ఏర్పాటు
- గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వ చర్యలు
- హార్వర్డ్ వర్సిటీ సైతం కోర్సులు అందించేందుకు ఆసక్తి
- సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ఫలితంగా కుదిరిన ఒప్పందాలు

హైదరాబాద్ – సూర్య వాస్తవం

హైదరాబాద్ నగరం గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా ఎదిగే క్రమంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. బ్రిటన్‌కు చెందిన ప్రతిష్టాత్మక 'యూనివర్సిటీ ఆఫ్ లండన్', అమెరికాలోని బోస్టన్‌కు చెందిన 'నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ' తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నాయి.

- మిగతా 2లో..



సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# ప్రధానిగా రాహుల్‌కే టీవీకే మద్దతు

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నకు ఆమె సమాధానం చెప్పారు. ఇండియా కూటమి తరఫున పీఎం అభ్యర్థిని ఇప్పటికే ఎంచుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ మధ్య విభేదాలు కేవలం ఊహాగానాలేనని కొట్టిపడేశారు. సీఎం విజ య్ ప్రధాని అవుతారనే ప్రచారం టీవీకే కా ర్యకర్తల ఉత్సాహం వల్లే జరుగుతోందని అది పార్టీ నాయకత్వం నిర్ణయాన్ని ప్రతిబింబించదన్నారు. సీఎం విజయ్ రాహుల్ గాం ధీని ప్రధాని అభ్యర్థిగా ఎంచుకున్నారని, ఆ దిశగానే ముందుకు వెళుతున్నారని తారాహై స్పష్టం చేశారు. మూడు ఆఫ్ ద నేషన్ సర్వే పై ప్రస్తుతానికి టీవీకే వ్యూహాత్మక మౌనం పాటిస్తుండగా, భారీ ఎత్తున ప్రధాని అభ్యర్థిపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరోవై పు ఇదే అంశంపై తమిళనాడు ఎండీఎంకే నేత వైకో మీడియాతో మాట్లాడుతూ.. ప్రధా ని అభ్యర్థి విషయంలో టీవీకే మంత్రులు వివాదాస్పద వ్యాఖ్యలు చేయకుండా చూసుకోవాలని వైకో సీఎం విజయ్‌కు సూచించా రు.

టీవీకే ప్రభుత్వాన్ని సీఎం విజయ్ అవినీతి రహితంగా నడిపిస్తున్నారని, ఇందులో ఎలాంటి సందేహం లేదనికొనియాడారు. ఈప్రభుత్వ పనితీరుకు వందకుగాను 80 మార్కులు ఇస్తున్నట్లు తెలిపారు. జాతీయస్థాయిలో రాహుల్‌గాంధీనే ప్రధాని అభ్యర్థిగా ఉంటారన్నారు. కావేరి నిర్వహణను కేం ద్రంలోని మోదీ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రజాస్వామ్యానికి ముప్పుగా వైకో అభివర్ణించారు.

# వెయ్యి దాటిన నేపాల్ మృతులు

(మొదటిపేజీ తరువాయి)

ఫ్రీజర్లు లేకపోవ డంతో డీఎన్ఏ పరీక్షలు చేపట్టిన అనంతరం తాత్కాలిక ఖననాలు చేపడుతున్నారు. ఇటు టిబెట్‌లోనూ 16 మంది మృతి చెందారని, 546 మంది గల్లంతయ్యారని చైనా అధికారికంగా ప్రకటించింది. నేపాల్ ప్రభుత్వం ఏ ర్పాటు చేసిన విపత్తు సహాయనిధికి రూ. 363.94 కోట్లు ఆర్థిక సహాయం లభించింది. నువాకోట్‌లోని త్రిభువన్ త్రిశూలి సెకండరీ పాఠశాల నిర్మాణానికి భారత్ సహాయం చేస్తుందని రాయబారి నవీన్ శ్రీవాస్తవ్ ప్రకటించారు. వరద ఉపద్రవం ముంచుకొ స్తుండడంతో దవాడి సమయస్ఫూర్తితో వె య్యిమంది విద్యార్థులు ప్రాణాలతో బయటపడ్డారు. సహాయక చర్యల కోసం ఐక్యరా జ్యసమితి (యూఎన్‌వో) బృందాలు కూడా నేపాల్‌కు చేరుకున్నాయి. 22వేల మంది పిల్ల ల్లో 2,600మందికి చికిత్స అవసరమని, వే లాది మంది గర్భిణులకు పోషకాహార సహా యం అవసమమని ప్రకటించింది. వరదల తో కలరా, మలేరియా, టైఫాయిడ్ వ్యాధు లు సంభవించే ప్రమాదం ఉందని, 19 పాఠశాలలు పూర్తిగా దెబ్బతినగా, వందమంది పి ల్లల తల్లిదండ్రుల ఆచూకీ లభించడం లేదని పేర్కొంది. నువాకోట్‌లోని ఓ భవనంలో 23 మంది మృతదేహాలు కుళ్లిపోయిన స్థితిలో లభ్యమయ్యాయి. తప్పిపోయిన కు టుంబ సభ్యుల జాడ కోసం వెతుకుతున్న వేలాది మంది ప్రజలతో ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు కిక్కిరిసిపోయాయి.

# విద్యార్థులపై కేసులు కొట్టివేత

**- నీట్ నిరసనలపై సుప్రీంకోర్టు తీర్పు**

**- హింస, ఆస్తి నష్టం కేసులపై దర్యాప్తు కొనసాగించాలి**

**- ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించండి**

**- విద్యార్థుల విజయమన్న అభిజీత్ దీప్కే**

న్యూఢిల్లీ– సూర్య వాస్తవం

నీట్ నిరసనల సందర్భంగా దేశవ్యాప్తంగా విద్యార్థులపై నమోదైన కేసులను రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద అధికారాలను ఉపయోగించి సుప్రీంకోర్టు మంగళ వారం కొట్టివేసింది. అదే సమయంలో నేర చరిత్ర ఉన్న 2,873 మంది ప్రదర్శనలలో హాజరయ్యారని, ఇందులో హింస, ఆస్తి నష్టానికి పాల్పడిన వారిపై అభియోగాలు కొనసాగించాలని ఢిల్లీ పోలీసులను కోర్టు ఆదేశించింది. ఆత్మహత్యకు పాల్పడిన నీట్ కుటుంబాలకు పరిహారం అందించాలని సుప్రీంకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. కేసులను కొట్టివేయాలనే అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవడంతో సెప్టెంబర్ 5న ఢిల్లీలో సీజేపీ చేపట్టనున్న నిరసనను ఉపసంహరించుకున్నట్లు అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ ప్రకటించారు. కోర్టు ఇస్తున్న సానుకూల హామీ, న్యాయబద్ధమైన పవిత్రతను కాపాడేందుకు, ఉత్తర్వుల దృష్ట్యా, నిరసన ప్రదర్శన పిలుపును ఉపసంహరించుకోవడం సముచితమని సీజేపీ భావిస్తోందని కోర్టుకు తెలిపారు.

**హామీలను ప్రభుత్వం కట్టుబడి ఉంది : తుషార్ మెహతా**

కేసు విచారణలో భాగంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ.. సీ ఇచ్చిన మూడు హామీలను ప్రభుత్వం నెరవేర్చేందుకు కట్టుబడి ఉందన్నారు. సీజేపీ ఢిల్లీలో నిరసనల సందర్భంగా విద్యార్థులపై నమోదైన కేసుల విషయంపై కేంద్రం మూడు హామీలు ఇచ్చిందని సుప్రీంకోర్టుకు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ఒక చారిత్రాత్మక క్షణంగా సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ ప్రకటించగా, తీర్పు విద్యార్థులకు దక్కిన విజయంగా వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అభివర్ణించారు.

# సెప్టెంబర్ 5న నిరసనలు రద్దు: సీజేపీ

(మొదటిపేజీ తరువాయి)

తీసుకున్న చర్యల దృష్ట్యా, సెప్టెంబర్ 5న జరగాల్సిన మార్చ్ పిలుపును సీజేపీ ఉపసంహరించుకుంటోందని తెలియజేశారు. ఢిల్లీ తో పాటు దేశంలోని ఇతర ప్రాంతాలలో నీట్ పేపర్ లీకేజ్ ను వ్యతిరేక నిరసనలో పాల్గొన్న విద్యార్థులపై నమోదు చేసిన అన్ని ఎఫ్ఐఆర్‌లను సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసిన విషయం తెలిసిందే. విద్యార్థుల నిరసన తర్వాత సీజేపీ నాయకులకు ఇచ్చిన మూడు హామీలకు కేంద్రం కట్టుబడి ఉందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. నీట్ పేపర్ లీకేజీని వ్యతిరేకిస్తూ గత నెల జూలై 20నజంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో పార్లమెంట్ మార్చ్ నిర్వహించిన విషయం తెలిసిందే. యువత ఆందోళనలతో కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు.

# ఉగ్రవాదంపై ఒక్కటవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

అవసరం ఉందన్నారు. 'ఉగ్రవాదం ఎవరికీ వ్యూహాత్మక ఆస్తి కాకూడదు' అని పాక్ ప్రధా ని షెహబాజ్ షరీఫ్ సమక్షంలోనే స్పష్టం చే శారు. ఉగ్రవాదంపై పోరులో ద్వంద్వ ప్రమాణాలకు తావివ్వరాదని అన్నారు. కిర్గిజ్‌స్తాన్ రాజధాని బిష్కెక్‌లో మంగళవారం జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సమావేశంలో మోదీ ప్రసంగించారు. ఆతిథ్య దేశ అధ్యక్షుడు సదిర్‌జపరోవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూ ద్ పెజెష్కియాన్, బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో, కజకిస్థాన్ అధ్యక్షుడు కాసిమ్‌జోమార్ట్ టోకాయెవ్, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, తజికిస్థాన్ అధ్యక్షుడు ఎ మోమాలి రహమాన్, ఉజ్బెకిస్థాన్ అధ్యక్షు డు షవ్కత్ మిర్జియోయెవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవా దం మానవాళికి తీవ్రమైన ముప్పుగా మా రిందని మోదీ పేర్కొన్నారు. ఒక ఘటన జరిగినప్పుడు ప్రతిచర్యగా చర్యలు తీసుకోవడం మాత్రమే సరిపోదని, ఉగ్రవాదానికి ఊతమి చ్చే మొత్తం వ్యవస్థను లక్ష్యంగా చేసుకోవాలని చెప్పారు. నిధులు, నియామకాలు, రాడి కలైజేషన్, సురక్షిత స్థావరాలపై సమగ్రంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

**పశ్చిమాసియా సంక్షోభం.. ప్రపంచంపై ప్రభావం**

ప్రస్తుత భద్రతా సవాళ్లు ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కావడం లేదని మోదీ అన్నారు. పశ్చిమాసియా సంక్షోభం దీనికి తాజా ఉదాహరణగా పేర్కొన్నారు. ప్రాంతీయ ఘర్షణల ప్రభావం ప్రపంచ ఇంధన భద్రత, సముద్ర వాణిజ్యం, సరఫరా గొలుసులపై పడుతోందని చెప్పారు. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలే ఈ ప్రభావాన్ని ఎక్కువగా ఎదుర్కొంటున్నాయని తెలిపారు. యుద్ధాలకు యుద్ధభూమిలో పరిష్కారం ఉండదని, చర్చలు--దౌత్యం ద్వారానే ఘర్షణలకు ముగింపు పలకాలని భారత్ మొదటి నుంచీ చెబుతోందని పునరుద్ఘాటించారు. వ్యవస్థీకృత నేరాలు, డ్రగ్స్ అక్రమ రవాణా, సమాచార భద్రత వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు ఎస్‌సీవోలోని సహకార వ్యవస్థలను మరింత సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.

**సార్వభౌమత్వాన్ని గౌరవించే అనుసంధానం**

ప్రాంతీయ అనుసంధానానికి భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని మోదీ తెలిపారు. రహదారులు, రైల్వేలు, విమాన మార్గాలతో పాటు కస్టమ్స్ ప్రక్రియల సరళీకరణ, డిజిటల్ డాక్యుమెంటేషన్, మెరుగైన లాజిస్టిక్స్ ద్వారా వాణిజ్యాన్ని సులభతరం చేయాలని సూచించారు.అయితే ప్రతి కనెక్టివిటీ ప్రాజెక్టు సభ్య దేశాల సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాల్సిందే అని స్పష్టం చేశారు. ఇది ఎస్‌సీవో చార్టర్ స్ఫూర్తికి అనుగుణమని చెప్పారు. భద్రత, అనుసంధానం, అవకాశాలే ఎస్‌సీవో భవిష్యత్‌కు మూడు ప్రధాన స్తంభాలని మోదీ పేర్కొన్నారు. భారత్ గతేడాది ప్రతిపాదించిన 'ఎస్‌సీవో సివిలైజేషనల్ డైలాగ్ ఫోరం' తొలి సమావేశాన్ని ఈ ఏడాదే భారత్‌లో నిర్వహిం చనున్నట్లు తెలిపారు.

**ఎస్‌సీవోకు 25 ఏళ్లు.. బిష్కెక్ డిక్లరేషన్**

ఎస్‌సీవో ఏర్పాటై 25 ఏళ్లు పూర్తయి న సందర్భంగా బిష్కెక్ డిక్లరేషన్‌ను ఆ మోదించారు. భద్రత, ఆర్థిక సహకారం, రవాణా అనుసంధానం, పర్యావరణం, కృత్రిమ మేధస్సు, మానవతా--సాంస్కృతిక రంగాల్లో సహకారానికి సంబంధించిన పలు పత్రాలపైనా సంతకాలు చేశారు. మొత్తం 28 పత్రాలను ఆమోదించి, సం తకాలు చేసినట్లు కిర్గిజ్ అధికారిక వార్తా సంస్థ వెల్లడించింది. 2025లో ఎస్‌సీవో అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కిర్గిజ్‌స్తాన్ నుంచి తదుపరి అధ్యక్ష బాధ్యతలు పాకిస్థాన్‌కు బదిలీ అయ్యాయి. వచ్చే ఎస్‌సీ వో ప్లస్ సమావేశాన్ని 2027లో ఇస్లామాబాద్‌లో నిర్వహించనున్నట్లు పాక్ ప్రధాని ప్రకటించారు. సమావేశానికి ముందు ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కాసేపు ముచ్చటించారు.

# బటన్ నొక్కడం కాదు.. ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఉండేదని, తమ ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికిందని చంద్రబాబు అన్నారు. వాలంటీర్ వ్యవస్థను దుర్వినియోగం చేసిన గత పాలకుల తీరును ఆయన తప్పుబట్టారు. ఇప్పుడు తాము నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి, పెంచిన పెన్షన్లను అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న చంద్రబాబు, 31 ఏళ్ల క్రితం ఇదే రోజు (సెప్టెంబరు 1) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేశానని, అప్పటి నుంచి ప్రజా చైతన్యం, ప్రజా భాగస్వామ్యమే ధ్యేయంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఇప్పటివరకు పెన్షన్ల రూపంలో రూ.73,507 కోట్లు అందించామని, గత రెండేళ్లలో సంక్షేమ పథకాల కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేశామని వివరించారు.

**మహిళా సాధికారత నుంచి సామాజిక న్యాయం వరకు**

మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చంద్రబాబు అన్నారు. పొదుపు ఉద్యమానికి శ్రీకారం చుట్టిన డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా నిలబెట్టామని, ఇప్పుడు 'దీపం-2.0' పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్నామని చెప్పారు. గత ఏడాది లక్ష మంది డ్వాక్రా మహిళలు ఎంఎస్ఎంఈలుగా ఎదిగారని, ఈ లక్ష్యాన్ని మరింత పెంచుతామని, వారు తయారు చేసే ఉత్పత్తులకు 'స్వయం' బ్రాండ్‌తో మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే 'స్త్రీశక్తి' కార్యక్రమం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి వారిపై ఆర్థిక భారం తగ్గించామని అన్నారు.

సంక్షేమం అంటే కేవలం డబ్బులు పంచడం కాదని, అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలోకి తీసుకురావడమేనని సీఎం పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లో ఇంకా ఉన్న వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా వడ్డెర్లకు మైనింగ్‌లో, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు కల్పించామని, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణను అమలు చేసి సామాజిక న్యాయం చేశామని గుర్తుచేశారు.

**అభివృద్ధి, సాంకేతికతతో నవశకం**

నదుల అనుసంధానంతో రాష్ట్రంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కరవు నేలకు కృష్ణా జలాలు అందించామని, శ్రీశైలం నుంచి మార్కాపురం వరకు నీళ్లు పారించడం తన జీవితంలో ఎనలేని ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రేపు గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తరలించబోతున్నామని, గోదావరి నీటిని అనకాపల్లి, విశాఖ మీదుగా వంశధార వరకు తీసుకెళ్తామని ప్రకటించారు.

గత పాలకులు పరిశ్రమలను తరిమేసి యువత భవిష్యత్తును అంధకారం చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోందని, విద్యుత్ సంస్థలను సమర్థంగా నిర్వహిస్తూ 'ట్రూ డౌన్' ద్వారా ఛార్జీల భారాన్ని తగ్గించామని తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ.1.5కే అందిస్తున్నామని, ప్రపంచ మార్కెట్లో ఏపీ ఆక్వా ఉత్పత్తులను అగ్రస్థానంలో నిలుపుతామని అన్నారు. ప్రజా పాలనలో సాంకేతికతను విరివిగా ఉపయోగిస్తామని, ఏఐ ట్యూటర్, ఏఐ డాక్టర్ వంటి వ్యవస్థలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, 1.60 కోట్ల కుటుంబాలకు ఆన్‌లైన్‌లోనే ప్రభుత్వ సేవలు అందించే వ్యవస్థను రూపొందిస్తామని వెల్లడించారు. నర్సాపురం అభివృద్ధికి ఆక్వా కల్చర్ యూనివర్సిటీ, డంప్ యార్డు, డెల్టా ఆధునికీకరణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

**ఏకగ్రీవాలు వద్దనడం వారి ఓటమి భయానికి నిదర్శనం**

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏ కూటమిదే విజయమని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే 'గొడ్డలి పార్టీ' స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకునేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు.ఏకగ్రీవాలను వద్దనడం వారి ఓటమి భయానికి నిదర్శనమని, గతంలో ప్రభుత్వాలే ఏకగ్రీవాలను ప్రోత్సహించాయని గుర్తుచేశారు. ఆయారాం-గయారాంలను అరికట్టేందుకు మేయర్, చైర్మన్ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో పెట్టామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లను కూడా తగ్గించి ఆ వర్గాలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు.. ఇక ఇక్కడే గ్లోబల్ విద్య!

(మొదటిపేజీ తరువాయి)

ఈ రెండు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం బ్రిటన్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. అయితే, రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంతో, అధికారుల బృందం అగ్రరాజ్యంలో పర్యటించింది. ఈ పర్యటనల్లో భాగంగా నిర్వహించిన ఉన్నత స్థాయి చర్చలు సఫలీకృతం కావడంతో, ఈ ప్రఖ్యాత విద్యాసంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు అంగీకరించాయి.వీటితో పాటు, ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం సైతం తెలంగాణలో స్వల్పకాలిక 'ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు', విభిన్న కోర్సులను అందించేందుకు ఆసక్తి కనబరిచినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థలతో జరిపిన చర్చలు కూడా ఫలవంతమయ్యాయి.

ఈ పరిణామంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలు తెలంగాణతో భాగస్వామ్యం కావడం రాష్ట్రానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర యువత విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా హైదరాబాద్?లోనే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం కింద విదేశీ వర్సిటీలకు లభించిన వెసులుబాటును వినియోగించుకుంటూ, ఉన్నత విద్యా రంగంలో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటోంది.

# కొండా వ్యవహారంపై పంచాయితీ

**- కేసీ వేణుగోపాల్ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ**

**- దాదాపు గంట పాటు జరిగిన సమావేశం**

**- మంత్రుల పనితీరు, పార్టీ అంతర్గత అంశాలపై రిపోర్ట్**

న్యూఢిల్లీ– సూర్య వాస్తవం

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. మంగళవారం నాడిక్కడ లోధి రోడ్ లోని కేసీ వేణు గోపాల్ నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. దాదాపు గంటసేపు పార్టీ, పాలనా అంశాలపై చర్చలు జరిపారు. మంత్రి వర్గ విస్తరణ, శాఖల మార్పు, మంత్రి కొండా సురేఖ, ప్రణాళిక సంఘం చైర్మెన్ జీ చిన్నారెడ్డిల తీరుపై క్రమశిక్షణ కమిటీ రిపోర్ట్ నేపథ్యంలో ఈ భేటికి ప్రాధాన్యత సంతరించుకుంది. వెయ్యి రోజుల పాలనపై ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు. మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై ఏం చేయాలనే దానిపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డితో పాటు మరికొందరు నేతలు పార్టీ లైన్ దాటి మాట్లాడుతున్న తీరు, దానివల్ల ప్రభుత్వానికి జరుగుతున్న రాజకీయ నష్టం వంటి అంశాలపై చర్చించారు. ఇలాంటి విషయాలపై పార్టీ అధిష్టానం ఫోకస్ చేయాలనీ సీఎం కోరినట్టు తెలిసింది. రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ దీనిపై లోతైన విచారణ జరిపిన తర్వాతే... నివేదికను అధిష్టా నంకు అందజేసినట్లు వివరించారు. మంత్రుల పనితీరు, పార్టీ అంతర్గత అంశాలపై కేసీకి సీఎం రేవంత్ రెడ్డి రిపోర్ట్ అందజేశారు. ఆయా శాఖల వారీగా పనితీరు వివరా లు, మంత్రుల వ్యవహారం, పార్టీలో మంత్రి పదవులు ఆసిస్తున్న నేతల పేర్లను ప్రస్తా వించినట్లు తెలిసింది. వీటితో పాటు నామినేటెడ్ పోస్టుల భర్తీపైనా చర్చ జరిగింది. సుదీర్ఘ కాలంగా పార్టీ వెన్నంటే ఉన్న సీనియర్లు, యువ నేతలకు అవకాశం కల్పిం చాలని సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇదే సందర్భంలో వెయ్యి రోజుల పాలన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న కార్య క్రమాలను తెలియజేశారు.

# సంపాదకీయం




## సోనియా బుక్ వివాదం..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు.. ఒకప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తన ఆత్మకథను బిలాంగింగ్ ఏ జర్నీ ఆఫ్ లవ్ పేరుతో రచించిన విషయం తెలిసిందే. ఈ పుస్తకంలో తన జీవితం.. రాజీవ్ గాంధీని వివాహం చేసుకోవడం.. ఇండియాకు రావడం.. కాంగ్రెస్ పార్టీలో తనకు ఎదురైన పరిణామాలు.. ఇతర అనుభవాలను సోనియాగాంధీ పుస్తకం రూపంలో తీసుకొచ్చారు. ఈ పుస్తకానికి సంబంధించి ఇప్పుడు వివాదం నెలకొంది. సోనియాగాంధీ రాసిన బిలాంగింగ్ జర్నీ ఆఫ్ లవ్‌లో వివాహస్పదమైన అంశాలు ఉన్నాయని.. బిజెపి నేతలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఆత్మకథ బిలాంగింగ్ ఎ జర్నీ ఆఫ్ లవ్ పుస్తకం ఇప్పుడు కాంగ్రెస్, బిజెపీ మధ్య మాటల యుద్ధానికి కారణమైంది. ఈ పుస్తకానికి భారత్‌లో తాము ప్రచురణకర్తలం కాదని ప్రముఖ పబ్లిషింగ్ హౌస్ పెంగ్విన్ రాండమ్ ఆఫ్ హౌస్ ఇండియా క్లారిటీ ఇచ్చేసింది. ఈ పుస్తకాన్ని నవంబర్ 10న విడుదల చేస్తున్నట్లు అమెరికాకు చెందిన పెంగ్విన్ రాండమ్ హౌస్ అనుబంధ విభాగం ఆల్‌ఫ్రెడ్ ఏ నాఫ్ ప్రకటించింది. ఇలా ప్రకటించిన కొద్దిరోజుల తర్వాత దీనికి రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. సోనియా ఆత్మకథ ప్రచరణ విషయంలో పిఆర్‌హెచ్‌ఐ వెనక్కి తగ్గిందన్న ఊహాగానాలు బయల్దేరాయి. అయితే, పుస్తకంలో ఎడిటోరియల్ మార్పులకు రచయిత్రి ఒప్పుకోకపోవటం వల్లే సోనియా ఆత్మకథను ప్రచురించకూడదని తాము నిర్ణయించుకున్నట్లు వచ్చిన వార్తలు ఏమాత్రం నిజం కాదని ఆ సంస్థ తెలిపింది. పుస్తక ప్రచురణకు తాము ఆసక్తిగానే ఉన్నామంటూనే రచయితలు ఇచ్చే సమాచార వాస్తవ నిర్ధారణ, పుస్తకానికి ఉపయోగపడే సిఫారసులు చేయడం అన్నది ప్రచురణకర్తగా తమ బాధ్యత విధి అని తెలుపుకొచ్చింది. ఈ నేపథ్యంలోనే బిలాంగింగ్ జర్నీ ఆఫ్ లవ్ పుస్తకాన్ని ఇండియాలో ప్రచురిస్తున్న పెంగ్విన్ రాండమ్ హౌస్ ఆఫ్ ఇండియా.. ఆ ప్రక్రియను నిలిపివేసినట్టు తెలుస్తోంది. దీనిపై కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. బిజెపి నేతల ఒత్తిడి వల్లే పెంగ్విన్ కంపెనీ ఈ నిర్ణయం తీసుకొని ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోనియాగాంధీ ఆత్మకథ అంటే బిజెపి నేతలు ఎందుకు బయపడుతున్నారని.. సోనియా గాంధీ తన జీవితంలో జరిగిన సంఘటనలను దేశ ప్రజల ముందు ఉంచడానికి ఒక పుస్తకం రూపంలో తీసుకొని వస్తుంటే.. బిజెపి నేతలు తట్టుకోలేక పోతున్నారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ఈ వివాదం కొద్దిరోజులుగా దేశ రాజకీయాలలో కలకలం సృష్టిస్తోంది. ఈ పుస్తకంలో సోనియాగాంధీ తన జీవితానికి సంబంధించిన అనేక విషయాలను ప్రస్తావించినట్టు తెలుస్తోంది. ఇటలీలో ఆమె జననం.. ఆ తర్వాత రాహుల్ గాంధీతో ఏర్పడిన పరిచయం.. అది ప్రేమగా మారడం.. ఆయనను వివాహం చేసుకోవడం.. ఇండియాకు రావడం.. రాహుల్ గాంధీ మరణం తర్వాత ఆమె జీవితంలో చోటుచేసుకున్న మార్పులు.. రాజకీయ ప్రయాణం.. ప్రధానమంత్రి పదవి దక్కకుండా పోవడం.. నాడు సుష్మా స్వరాజ్ చేపట్టిన ఆందోళనలు.. సోనియాగాంధీ ప్రధానమంత్రి పదవిని వదులుకున్న తీరు.. కేవలం యూపీఏ చైర్ పర్సన్‌గా మాత్రమే మిగిలిన తీరు.. బిజెపి ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులు.. కేంద్ర దర్యాప్తు సంస్థలు నమోదు చేసిన కేసులు.. వీటన్నింటిని సోనియాగాంధీ తన ఆత్మ కథలో ప్రస్తావించినట్టు తెలుస్తోంది. ప్రధానంగా సోనియాగాంధీకి ప్రధానమంత్రి పదవి దూరంగా వెనక బిజెపి కుట్ర ఉందని ఆ పుస్తకంలో రాసినట్టు విశ్లేషకులు అంటున్నారు. ఈ అంశాలు తమకు వ్యతిరేకంగా ఉంటాయని బిజెపి నేతలు భావిస్తున్నట్టు నేషనల్ మీడియాలో వార్తలు ప్రసారం అవుతున్నాయి. అందుపల్లే బీజేపీ నేతలు పెంగ్విన్ కంపెనీ మీద ఒత్తిడి తీసుకురావడంతో మనదేశంలో ప్రచురణ నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక గహ్లోట్ తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేశారు.."సోనియాగాంధీ రాసిన ఆత్మకథలు మార్పులు కావాలని పెంగ్విన్ కంపెనీ కోరడమేంటి.. అందువల్లే ప్రచురణ నిలిపివేసిందా.. దీని వెనక బిజెపి నాయకులకు ఉన్నారు. వారు రాజకీయంగా ఒత్తిడి తీసుకొస్తున్నారు.. ఆత్మకథని కూడా తట్టుకోలేని స్థితిలో బిజెపి నాయకులు ఉన్నారని" అశోక్ వ్యాక్యానించారు. మరోవైపు సోనియాగాంధీ ఆత్మ కథను నిలిపివేయడం బిజెపి చవకబారు రాజకీయాలకు అదృష్టమని ఆరోపించారు. మరోవైపు ఈ వివాదంపై పెంగ్విన్ కంపెనీ స్పందించింది. ఒక పుస్తకాన్ని ప్రచురించే క్రమంలో అన్ని అంశాలను పరిశీలిస్తామని.. ఇందులో వివాదాలకు ఆస్కారం లేదని క్లారిటీ ఇచ్చింది. సోనియా ఆత్మకథ పుస్తకం ప్రచరణ విషయంలో మోడీ ప్రభుత్వం ఒత్తిడికి పెంగ్విన్ రాండమ్ హౌస్ ఆఫ్ ఇండియా లొంగిపోయిందని కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇది భావవ్యక్తీకరణ స్వేచ్ఛను హత్య చేయడమే అంటూ ఎన్డీఏ పై విమర్శలతో మండిపడ్డారు. మోడీ ప్రభుత్వ హయాంలో భారత భూభాగాలను చైనా ఆక్రమించడం, ఆర్ఎస్ఎస్ సహా పలు అంశాలపై మార్పులు చేయడానికి సోనియా గాంధీ అంగీకరించకపోవడంతోనే పుస్తక ప్రచురనకు పిఆర్‌హెచ్‌ఐ వెనుకడుగు వేసిందనేది కాంగ్రెస్ ఆరోపణ. అటు పుస్తకంలోని కంటెంట్ పై బీజేపీ పలు ప్రశ్నలు, అనుమానాలు లేవనెత్తింది. సోనియా గాంధీ రాసిన పుస్తకం ఆత్మకథనా లేక కల్పిత గాధనా అనేది తేలాలని అంటుంది. ఇది రచయిత్రి, ప్రచురణకర్త తేల్చుకోవాల్సిన విషయంగా కమలనాథులు చెబుతున్నారు. ఆత్మకథగా పేర్కొన్న పుస్తకం కల్పిత కథ అయితే, ప్రచురించడానికి ముందు పబ్లిషర్ దానిని తప్పక పరిశీలిస్తారనేది బిజెపి వాదన. ఆత్మకథ పేరుతో కాంగ్రెస్ రాజకీయం చేయాలని చూస్తుందని ఈ పుస్తకం విడుదల విషయంలో కాంగ్రెస్ నేతలు అల్లుతున్న స్టోరీలు చాలా విడ్డూరంగా ఉన్నాయని బిజెపి కౌంటర్ అటాక్ చేస్తుంది. భారత్‌లో బిలాంగింగ్ పుస్తక పంపెనీదారు ఎవరనే విషయమై ఇప్పటికీ ఇంకా స్పష్టత రాలేదు. అయితే, ఈ బుక్ వెర్షన్ రూ. 2615 ఫ్రీ ఆర్డర్ కోసం అందుబాటులో ఉన్నట్లు అమెజాన్ ఈ కామర్స్ వెబ్సైట్ చూపిస్తోంది. ఈ వెబ్‌సైట్ ప్రకారం.. సోనియా గాంధీ ఆత్మకథ ఈ బుక్‌ను బ్రిటన్‌కు చెందిన హార్పర్‌కాలిన్స్ అనుబంధ విభాగం విలియం కాలిన్స్ ప్రచురించింది. మరి వివాదంతో మొదలైన ఈ పుస్తకం ముందుముందు రాజకీయంగా ఎలాంటి రచ్చలు రాజేస్తుందన్న ఉత్కంఠ పొలిటికల్ వర్గాల్లో పెరుగుతోంది.

# బీసీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

- వై.నాగేశ్వరావు యాదవ్ కర్నూలు డీసీఎంఎస్ చైర్మన్ అండ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు



**కర్నూలు - సూర్య వాస్తవం :** కర్నూలు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ఆధ్వర్యంలో కర్నూలు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వై నాగేశ్వరరావు అధ్యక్షతన బీసీల హక్కులు సమస్యల పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని బీసీ వర్గాల సంక్షేమం, అభివృద్ధి సామాజిక న్యాయానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి పత్తికొండ శాసనసభ్యులు కె.ఈ. శ్యామ్ కుమార్ మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి శ్రీ ఎన్. రాఘవేంద్ర రెడ్డి , రాష్ట్ర స్థాయి చైర్మన్లు ఎం. దేవేంద్రప్ప కుర్వ కార్పొరేషన్, కప్పట్రాళ్ల బొజ్జమ్మ వాల్మీకి కార్పొరేషన్, కె. పార్వతమ్మ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, మిన్నప్ప కుర్ని కార్పొరేషన్, విక్రమ్ సింగ్ బొందిలి కార్పొరేషన్, కె. నాగేంద్ర జిల్లా గ్రంథాలయ చైర్మన్, వివిధ కార్పొరేషన్లకు చెందిన డైరెక్టర్లు బీజేపీ నాయకులు మురళి నాయుడు జనసేన నాయకులు సుబ్బయ్య, రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ డైరెక్టర్లు, కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు, శ్రీయుతులు కొంకటి లక్ష్మి నారాయణ, ఎల్.వి. ప్రసాద్, పి. విజయ కుమార్, పి. అయ్యత్ బీ , కృష్ణాజి రావు, జి. విజయ లక్ష్మి యాదవ్ , పి. శ్రీనివాసులు, రామాంజనేయులు, జె. తిరుపాల్ బాబు, జి. అశోక్ కుమార్ యాదవ్, నంది మధుసూదన్ నాయుడు, వెంకట రాముడు, బి. హులెప్ప, రామచంద్ర నాయుడు, బి. రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు కె.వి. మధు, ఎం. రవికుమార్, పి.బి.వి. సుబ్బయ్య తదితరులతో పాటు కూటమి పార్టీలకు చెందిన బీసీ నాయకులు పాల్గొని, బీసీల సంక్షేమం మరియు అభివృద్ధికి సంబంధించిన అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రంలో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం మరింత పెంచే విధంగా స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించింది ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల సమావేశంలో హర్షం వ్యక్తం చేయడం జరిగింది. బీసీ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించినందుకు నూతన రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసినందుకు , అలాగే క్రీడల్లో బీసీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు క్రీడా పాఠశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల సమావేశం స్వాగతించింది. బీసీ వర్గాల సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు నూతన బీసీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడం పట్ల సమావేశంలో సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. బీసీ వర్గాలకు సామాజికంగా, ఆర్థికంగా రక్షణ కల్పించే విధంగా బీసీలకు రక్షణ (కవచం) చట్టం కల్పించినందుకు ప్రభుత్వం పట్ల సమావేశం హర్షం వ్యక్తం చేసింది. మత్స్యకారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జి.ఓ. నెం.217ను రద్దు చేసి, నీటి వనరులపై మత్స్యకారులకు హక్కులు కల్పించి మరియు ఆర్థిక వెసలు బాటు కల్పించినందుకు గాను ప్రభుత్వం నిర్ణయించడం పట్ల సమావేశం స్వాగతించింది. గీత కార్మికుల ఆర్థిక అభివృద్ధి కోసం మద్యం షాపుల్లో 10 శాతం వాటా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల సమావేశంలో హర్షం వ్యక్తం చేయడం జరిగింది. నాయి బ్రాహ్మణుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరికి నెలకు రూ.25 వేల రూపాయలు ప్రకటించడం గురించి సమావేశం కృతజ్ఞతలు తెలియజేసింది. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ అందించాలని, అలాగే రూ.25 వేల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల సమావేశం హర్షం వ్యక్తం చేసింది. రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ అవసరమైన మేరకు నిధులు కేటాయించి, బీసీ వర్గాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల సమావేశం స్వాగతించింది.

కులగణన ద్వారా బీసీలకు జనాభా ప్రాతిపదికన కేంద్ర ప్రభుత్వం నుంచి లభించే రాయితీలు, సంక్షేమ పథకాలు మరియు ఇతర ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో కోరడం జరిగింది. బీసీల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం పై అంశాలపై సానుకూలంగా స్పందించి నిర్ణయాలు తీసుకున్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గౌరవ ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర బీసీ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. టిడిపికి అన్ని విధాలుగా అండగా నిలిచి బలోపేతం చేస్తూ స్థానిక ఎన్నికల విజయానికి కృషి చేస్తామని వక్తలు తెలియజేశారు.

# రాష్ట్ర ఆడిట్ శాఖ కర్నూలు ఆర్‌డి గోవిందప్పకు ఘన సత్కారం...!

- అంకితభావంతో విధులు నిర్వహించిన గోవిందప్ప
- పదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు
- గోవిందప్ప సేవలు మరువలేనివి : హోలిగా నరసప్ప



**కర్నూలు - సూర్య వాస్తవం :** కర్నూలు జోన్ రాష్ట్ర ఆడిట్ శాఖ కర్నూలు అర్‌డి గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన గోవిందప్పకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా ఆడిట్ శాఖ అధికారులు, సిబ్బందితో పాటు నీలకంఠ రెడ్డి, ఐఏఎస్ హాజరై గోవిందప్పకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ హోలిగా నరసప్ప మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆడిట్ శాఖలో గోవిందప్ప అందించిన సేవలు అభినందనీ యమని కొనియాడారు. విధి నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత, అంకితభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం గోవిందప్ప ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం గోవిందప్పను అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ పలువురు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఆడిట్ శాఖ అధికారులు, సిబ్బంది, సహచర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఆర్, డీఏ ప్రకటించి బకాయిలను తక్షణమే చెల్లించాలి

- నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన...!
- పీఆర్‌సీ కమిషన్ వెంటనే నియమించాలి
- సెప్టెంబర్ 1 నుంచి 11 వరకు తొలి దశ ఉద్యమం
- ఏపీజేఏసీ అమరావతి అనంతపురం చైర్మన్ ఆర్ ఎన్ దివాకర్ బాబు



**అనంతపురం - సూర్య వాస్తవం :** ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కార్యవర్గం, ఉద్యమ కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు అనంతపురం జిల్లాలోని అన్ని మండలాల్లో ఉద్యోగులు మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. పీఆర్‌సీ కమిషన్‌ను వెంటనే నియమించాలని, ఐఆర్, డీఏలను తక్షణమే ప్రకటించాలని, పీఆర్‌సీ, డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1 నుంచి 11వ తేదీ వరకు తొలి దశ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 1న "సీఎం సార్.. మా డబ్బులు మాకివ్వండి" అనే నినాదంతో సెల్‌ఫోన్ డీపీలు ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి 5వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకానున్నారు. సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు 'చేయి చేయి కలుపుదాం' కార్యక్రమం నిర్వహించి కార్యాలయాలను సందర్శిస్తూ ఉద్యోగులను ఉద్యమంలో భాగస్వాములను చేయనున్నారు. సెప్టెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు భోజన విరామ సమయంలో నిరసనలు చేపట్టనున్నారు. సెప్టెంబర్ 11న జిల్లా కేంద్రంలో కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణపై చర్చించనున్నారు.

**రెండో దశలో మరింత విస్తృతంగా..**

సెప్టెంబర్ 15 నుంచి 26వ తేదీ వరకు రెండో దశ ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి 'నిబంధనల మేరకు పని' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 15 నుంచి 22వ తేదీ వరకు సామాజిక మాధ్యమాల్లో డీపీలు, ఫొటోలు, చిన్న వీడియోల ద్వారా ఉద్యమాన్ని విస్తృతంగా ప్రచారం చేయను న్నారు. సెప్టెంబర్ 15 నుంచి 25వ తేదీ వరకు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు అందజేయనున్నారు. సెప్టెంబర్ 17న నల్ల కండువాలతో నిరసన చేపట్టి "సీఎం సార్.. మా డబ్బులు మాకివ్వండి" అనే నినాదంతో మానవహారం నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 23న కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టనున్నారు. సెప్టెంబర్ 26న ఉద్యోగుల కుటుంబ సభ్యులతో కలిసి "మా డబ్బులు మాకివ్వండి" అనే నినాదంతో ధర్నా నిర్వహించనున్నట్లు ఆర్ ఎన్ దివాకర్ బాబు తెలిపారు.

**మూడో దశకు సిద్ధం**

తొలి, రెండో దశ ఉద్యమాల అనంతరం కూడా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే మూడో దశలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఉద్యోగ సంఘాల నాయకులు స్పష్టం చేశారు.



## సాగునీటిపై ఐఏబీ కీలక నిర్ణయాలు...!

**- ఎల్నినో ప్రభావంతో సాగునీటి వినియోగంపై కీలక నిర్ణయాలు**
**- తాగునీటికి తొలి ప్రాధాన్యత.. ఆరుతడి పంటలకే నీటి విడుదల**
**- వరి, మిర్చి సాగుకు నీటి అవకాశం లేదు: మంత్రి పయ్యావుల**




**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం :** అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమావేశంలో పాల్గొని జిల్లాలో సాగునీటి పరిస్థితి, నీటి లభ్యత, పంటల ప్రణాళికపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. ప్రస్తుత విపత్కర ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో తాగునీటికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈసారి వరి, మిర్చి పంటలకు నీరు అందించే అవకాశం లేదని, ఆరుతడి పంటలకు మాత్రమే నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. రైతులు అనవసరంగా పెట్టుబడులు పెట్టి నష్టపోకుండా ప్రత్యామ్నాయ పంటలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికా రులను ఆదేశించారు. హెచ్ఎల్ఎల్ఎస్ నీటిపై సెప్టెంబర్ 4 అనంతరం మరోసారి చర్చించి స్పష్టత ఇస్తామని చెప్పారు. పీఏబీఆర్‌లో నీటి నిల్వలు తగ్గకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా తుంగభద్ర డ్యామ్ మూసివేసేలోపు అందుబాటులోకి వచ్చే నీటిని గరిష్ఠంగా సద్వినియోగం చేసుకునేలా 80 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌తో పాటు పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకు పాలన...

**- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్...!**
**- సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం:**
**- వరుసగా రెండో రోజు ప్రజా సమస్యలపై పయ్యావుల కేశవ్ దృష్టి**



**అనంతపురం – సూర్య వాస్తవం :** అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వరుసగా రెండో రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు క్యాంపు కార్యాలయానికి చేరుకుని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను మంత్రి పయ్యావుల కేశవ్ స్వయంగా పరిశీలించి, ఆయా సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అవసరమైన సేవలు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపించడమే ప్రజాదర్బార్ ప్రధాన ఉద్దేశమని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజాదర్బార్ కు వచ్చిన ప్రతి వినతిని సానుకూలంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## మున్సిపల్ కార్మికులుకు దుస్తుల పంపిణీ

**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి పట్టణం గుత్తి మున్సిపల్ ఆఫీసులో రిటైర్డ్ మున్సిపల్ కమీ షనర్ బి.జబ్బార్ మియా కమీషనర్‌గా విధులు నిర్వహించిన 2 సంవత్సరాలకాల వ్యవధిలో గుత్తి మున్సి పాలిటీ ప్రజారోగ్య రక్షణలో సహక రించిన ప్రజారోగ్య విభాగం వర్కర్స్‌కు ఇంజనీరింగ్ విభాగం వర్కర్స్ కు దుస్తులు పంపిణీ చేసి వారిపై అభిమానం చాటుకున్నారు. ఆయన పుట్టిన రోజు వేడుకలు కూడా మున్సిపల్ ఆఫీసు యందు అభిమానాధారణతో జరి గినవి. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గుత్తి మున్సిపల్ అధికారులు, సిబ్బంది,సచివాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ,ప్రయివేటు సంస్థల అధికా రులు, సిబ్బంది, స్వచ్ఛంద సం స్థల అధికారులు,సిబ్బంది,గుంతక ల్లు నియోజక వర్గం,గుత్తి మున్సిపా లిటీకి సంబంధించిన అన్ని రాజకీ య పార్టీ ప్రజా ప్రతినిధులు సహకా రంతో నా విధి నిర్వహణలో గుత్తి మున్సిపాలిటీ యందుని ర్వహించిన విధి నిర్వహణ నా జీవితంలో మర్చిపోని కాలంగా నన్ను ఆదరించిన గుత్తి పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన పుట్టిన రోజు వేడుకలకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వర్కర్లకు పేరు పేరున కృతజ్ఞత లు తెలిపారు.



# అనంతపురం సాగునీటి పరిస్థితులపై సమగ్ర సమీక్ష...!

**- ఎల్నినో ప్రభావంపై రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలి**
**- తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత.. పంటలు, పశువులు, పండ్ల తోటల రక్షణకు చర్యలు**
**- నీటి ప్రతి బొట్టునూ సద్వినియోగం చేసుకునేలా సమన్వయంతో పనిచేయాలి: ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**



**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం :** జిల్లాలో సాగునీటి పరిస్థితులు, నీటి లభ్యత, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, రానున్న పంట కాలంలో చేపట్టాల్సిన చర్యలపై సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశంలో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జేసీ అస్మిత్ రెడ్డి, బండారు శ్రావణి శ్రీ, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తది తరులు పాల్గొని అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనా రాయణ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది ఎల్నినో ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల అధికారులు పర్యటించి ఎల్నినో ప్రభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయాల్సిన పంటలపై రైతులకు సూచనలు ఇవ్వాలని కోరారు. వ్యవసాయం తర్వాత పశుపోషణ కూడా జిల్లాలో కీలక రంగమని పేర్కొన్న ఎంపీ, పశువుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు పశు గ్రాసం పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పశువులకు అవసరమైన నీరు, మేత అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

**తాగునీటికి తొలి ప్రాధాన్యత**

ప్రజలందరికీ తాగునీరు అందించడం అత్యంత ముఖ్యమైన బాధ్యత అని ఎంపీ పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజల తాగునీటి అవసరాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కోరారు. నీటి లభ్యతను ఎప్పటికప్పుడు అంచనా వేసి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

**పండ్ల తోటల రక్షణకు చర్యలు**

అనంతపురం జిల్లాలోని పండ్ల తోటలను కాపాడేందుకు ఉద్యాన పంటలకు అవసరమైన నీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని హార్టికల్చర్ శాఖ అధికారులను ఆదేశించారు. నీటి కొరత పరిస్థితుల్లో పండ్ల తోటలకు తక్కువ నీటితో ఎక్కువ ప్రయోజనం పొందే విధానాలపై రైతులకు సాంకేతిక సూచనలు అందించాలని సూచించారు. క్లిష్ట పరిస్థితుల్లో రైతులు నష్టపోకుండా ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. జిల్లాలో అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకుంటూ నీటి ప్రతి బొట్టునూ సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

# విద్యుత్ వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**- తిరుపతిలో విద్యుత్ శాఖ సీఎండీని కలిసిన ఎమ్మెల్యే**
**- నూతన సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు ఇతర సామగ్రి కావాలని విజ్ఞప్తి**
**- సానుకూలంగా స్పందించిన విద్యుత్ శాఖ సీఎండి శివశంకర్**



**అనంతపురం ప్రతినిధి – సూర్య వాస్తవం :** నగరంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా తిరుపతిలోని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్యాల యంలో సంస్థ సీఎండీ ఎల్.శివశంకర్‌ను ఎమ్మెల్యే కలిశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలు, మౌలిక వసతుల అవసరాలపై వినతిపత్రం అందజేసి పలు ప్రతిపాదనలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అను గుణంగా నారాయణపురం పంచాయతీ, రుద్రంపేట, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో నూతన విద్యుత్ ఉపకేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక వసతులు మెరుగుపడితే వినియోగ దారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. అదేవిధంగా విద్యుత్ సరఫరాలో తరచూ ఏర్పడుతున్న అంతరాయాలు, అధిక భారం, వోల్టేజీ హెచ్చుతగ్గులను నివారించేందుకు 160 కేవీఏ సామర్థ్యం కలిగిన 20 పంపిణీ విద్యుత్ మార్పిడులను ఏర్పాటు చేయాలని కోరారు. పాత విద్యుత్ స్తంభాలు, కేబుళ్లు, విద్యుత్ లైన్లను తొలగించి వాటి స్థానంలో నూతన లైన్లు, అవసరమైన ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**బస్టాండ్ వద్ద ఉపకేంద్రానికి అనుమతులు ఇవ్వాలి**

అనంతపురం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద 33/11 కేవీ ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుకు సంబంధించిన పరిపాలనా అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సీఎండీని కోరారు. నగర ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు భవిష్యత్‌లో పెరిగే విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదిత పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

**సానుకూలంగా స్పందించిన సీఎండీ**

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వినతిపై సీఎండీ ఎల్.శివశంకర్ సానుకూలంగా స్పందించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అంశాలపై అనంతపురం విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్‌కు తగిన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.

## రహమతుల్లా అలైహి వారి ఉర్సే షరీఫ్ ఉరుసును విజయవంతం చేయండి



**పామిడి– సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని బెస్తవీధిలో వెలసిన హాజరత్ సయ్యద్ ఖాదర్ వలీ బాబా మదనీ ఉరుసు మహోత్సవం ఈనెల 4,5,6 తేదీల యందు అంగరంగ వైభవోపేతంగా జరుగుతున్నదని, ఈ ఉరుసు గత 80 సంవత్సరముల నుండి ప్రతి ఏటా ఇదే తేదీల యందు నిర్వహిస్తున్నట్లు సిపిఐ సీనియర్ నాయకుడు కే.రహీం కరపత్రం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నాటి నుండి నేటి వరకు తమ కోరికలు నెరవేరుటకు పూజలు జరుపు కొనుచున్నారు. ఆ మహనీయుని ఉరుసు వేడుకలలో 4 5 6 తేదీలలో మహా వైభవంగా జరుపుటకు పెద్దలను నిశ్చయించడమైనదని ఆయన తెలిపారు. శుక్రవారం గంధం (సంధల్) జుమ్మ రాత్రి 8 గంటలకు, దివంగత పిసి చిన్న రావు గారి కుమారుడు పిసి రానోజీరావు ఇంటి దగ్గర నుండి పూల చాందిని పెద్ద ఎత్తున ఊరేగింపుతో బీజాపూర్ 5 స్టార్ గ్రామంతో, ఫకీర్ల జులూస్ తో పట్టణ పురవీధులలో ఊరేగింపు మహోత్సవం దర్గా చేరుతుంది. కావున ప్రతి ఏటా మాదిరి అన్ని మతాలవారు పాల్గొని జయప్రదం చేయాలని దర్గా కమిటీ విజ్ఞప్తి చేశారు. శనివారం ఉరుసు హఫ్తా రాత్రి 9 గంటలకు నాత్ ఖా ప్రోగ్రాం జరుగును, ఆదివారం జీయారతే (షంషీర్) ఇత్వార్ ఉదయం 6:30 కి ఫాతేహా కార్యక్రమం తదనంతరం మధ్యాహ్నం 1గంట నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని ఆయన పేర్కొన్నారు.

## పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి, దిలీప్ రెడ్డి



**పామిడి – సూర్య వాస్తవం :** ఉమ్మడి అనంతపురం జిల్లా వైసీపీ నియోజకవర్గం ఇన్‌చార్జ్‌లతో కీలక సమావేశంలో రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఉమ్మడి అనంతపురం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు వై.వెంకటరామిరెడ్డి అనంతపురం పార్లమెంట్ పరిశీలికుడు నరేష్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దిలీప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో పార్టీ పరిస్థితులు, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం నాయకులు--కార్యకర్తల సమన్వయం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం వంటి పలు అంశాలపై చర్చించారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

## స్థానిక ఎన్నికలపై వైసీపీ దృష్టి...!

**- మిథున్‌రెడ్డితో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కీలక భేటీ**
**- పార్టీ బలోపేతానికి కార్యాచరణపై నేతలతో మిథున్‌రెడ్డి చర్చ**
**- రాబోయే రోజుల్లో ప్రజల్లోకి మరింతగా వెళ్లేందుకు వ్యూహరచన**



**అనంతపురం - సూర్య వాస్తవం :** ఉమ్మడి అనంతపురం జిల్లా వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలు, నియోజకవర్గాల వారీగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై నేతలు సమగ్రంగా చర్చించారు. క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మరింత చేరువయ్యేలా కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తూ గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తామని నేతలు పేర్కొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం...!

**- విద్యార్థులకు అవగాహన కల్పించిన చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణమూర్తి**




**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం :** విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణమూర్తి సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం 1వ రోడ్డులోని శారద మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో పోషకాహారం, నోటి పరిశుభ్రత, రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ.. పిల్లల ఎదుగుదల, ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో అవసరమన్నారు. పోషకాహార వనరులు, పోషకాహార లోపం వల్ల ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను విద్యార్థులకు వివరించారు. ఇంట్లో అందుబాటులో ఉండే ఆహార పదార్థాలతోనే శరీరానికి అవసరమైన పోషకాలను పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు ప్యాక్ చేసిన స్నాక్స్, శీతల పానీయాలకు అలవాటు పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. విపరీతంగా ప్రచారం చేసే ప్రాసెస్డ్ ఫుడ్, పానీయాల కంటే గుడ్లు, తాజా కూరగాయలు, పండ్లు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని పేర్కొన్నారు. తగినంత నీరు తాగడంతో పాటు నోటి పరిశుభ్రతను పాటించడం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు డాక్టర్ కృష్ణమూర్తి సమాధానాలు ఇచ్చి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం. నాగ రంగయ్య, కమిటీ సభ్యులు రామాంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకుడు కుంచే మునెప్ప మృతి

**- ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సంతాపం**





**తనకల్లు - సూర్య వాస్తవం :** తనకల్లు మండలం పరాకు వాండ్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల కన్వీనర్ కుంచే మునెప్ప అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మంగళవారం కార్యకర్త నివాసానికి వెళ్లి కుంచే మునెప్ప భౌతికకాయాన్ని పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి కుంచే మునెప్ప చేసిన సేవలు, పార్టీ బలోపేతానికి ఆయన అందించిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ఆయన మృతి పట్లపార్టీకి, తీరని లోటు మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కుంచే మునెప్ప కు నివాళులు అర్పించారు

# సీసీ రోడ్డును ప్రారంభించిన ఎంపీ అంబికా... ఎమ్మెల్యే దగ్గుపాటి...!

**- రెండేళ్లలో నాలుగు పంచాయతీల్లో రూ.60 కోట్లతో అభివృద్ధి పనులు**
**- గతంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నాం: ఎమ్మెల్యే దగ్గుపాటి**
**- నగర అభివృద్ధిలో 'దగ్గుపాటి మార్క్' కనిపిస్తోంది: ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**
**- ప్రజల వద్దకే పింఛన్లు.. పంపిణీ తీరుపై లబ్ధిదారులతో ఎంపీ ఎమ్మెల్యే ఆరా**



**అనంతపురం ప్రతినిధి - సూర్య వాస్తవం :** మూడు దశాబ్దాలకు పైగా ఉన్న సమస్యలకు రెండేళ్లలోనే పరిష్కారం చూపిస్తూ అనంతపురం అభివృద్ధికి కృషి చేస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని 34వ డివిజన్ మారుతినగర్‌లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎన్టీఆర్ సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే 'ఇంటింటికి కూటమి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అలాగే రుద్రంపేట పంచాయతీ పరిధిలోని విమలా ఫరూక్‌నగర్‌లోనూ పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే.. ప్రతి నెలా పింఛన్లు ఇంటి వద్దకే వచ్చి అందుతున్నాయా? లేదా? అని ఆరా తీశారు. పింఛన్ల పంపిణీపై లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

**రూ.35 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభం**

అనంతరం ఆలమూరు రోడ్డులోని పీవీకేకే కళాశాల వద్ద రూ.35 లక్షలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో రుద్రంపేట పంచాయతీలో అనేక సమస్యలు నెలకొన్నప్పటికీ గత ప్రభుత్వం వాటిని పట్టించు కోలేదని విమర్శించారు. 30 నుంచి 35 ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలకు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే పరిష్కారం చూపిస్తున్నామని తెలిపారు. రుద్రంపేట పంచాయతీలోనే సుమారు రూ.25 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.

**వరద సమస్యకు శాశ్వత పరిష్కారం**

వర్షాకాలంలో నడిమి వంకలో భారీగా నీరు చేరడంతో రుద్రంపేటలోని పలు కాలనీలు ముంపునకు గురవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం కోసం రూ.128 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. త్వరలోనే నిధులు మంజూరవుతాయని, అనంతరం పనులు చేపడతామని వెల్లడించారు.

**నాలుగు పంచాయతీల్లో రూ.60 కోట్ల అభివృద్ధి**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నాలుగు పంచాయతీల పరిధిలో సుమారు రూ.60 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రోడ్లు, డ్రైనేజీల సమస్యలు లేకుండా మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. పింఛన్ల పంపిణీలో ప్రజల నుంచి సానుకూల స్పందన కనిపిస్తోందన్నారు. కొత్త పింఛన్ల కోసం పలువురు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నారని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో మూడు లక్షల కొత్త పింఛన్లు మంజూరు కానున్నాయని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

**అనంతపురం అభివృద్ధిలో 'దగ్గుపాటి మార్క్'**

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం నగర అభివృద్ధిలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తనదైన ముద్ర చూపిస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు మండలంలో 235 పోలింగ్ స్టేషన్లు...!

**- జాబితాను ప్రచురించిన ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్**
**- మైలారంపల్లిలో కొత్తగా రెండు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు**



**ఉరవకొండ టౌన్ - సూర్య వాస్తవం :** పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఉరవకొండ మండలంలోని పోలింగ్ స్టేషన్ల జాబితాను ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ ప్రచురించారు. పంచాయతీల వారీగా పోలింగ్ స్టేషన్ల వివరాలను నోటీసు బోర్డులో ప్రదర్శించారు. మండలంలోని పంచాయతీల పరిధిలో మొత్తం 235 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో 30,903 మంది ఓటర్లు ఉండగా 60 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఆమిద్యాల పరిధిలో 5,334 మంది ఓటర్లకు 14, బూదగవి పరిధిలో 1,592 మంది ఓటర్లకు 10, చిన్నముష్టూరు పరిధిలో 1,664 మంది ఓటర్లకు 10 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఇంద్రావతి పంచాయతీలో 713 మంది ఓటర్లకు 8, లత్తవరం పరిధిలో 1,478 మంది ఓటర్లకు 10, లత్తవరం తండాలో 491 మంది ఓటర్లకు 8, మోపిడి పరిధిలో 2,025 మంది ఓటర్లకు 10, నెరమెట్లలో 1,845 మంది ఓటర్లకు 10 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నింబగల్లులో 2,481 మంది ఓటర్లకు 12, పెద్దకౌకుంట్లలో 6,101 మంది ఓటర్లకు 14, పెద్దముష్టూరులో 1,222 మంది ఓటర్లకు 8, రాకెట్లలో 3,551 మంది ఓటర్లకు 12, రాయంపల్లిలో 1,061 మంది ఓటర్లకు 8, రేణుమాకులపల్లిలో 1,502 మంది ఓటర్లకు 10 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మైలారంపల్లి గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు కీలక మార్పు: గత ఎన్నికల్లో కౌకుంట్ల, వై.రాంపురం గ్రామాల్లో చెరో 7 పోలింగ్ స్టేషన్లు ఉండగా, మైలారంపల్లి గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు వై.రాంపురంలోని రెండు పోలింగ్ స్టేషన్లను మైలారంపల్లిలో కొత్తగా ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

షేక్‌షానుపల్లి పరిధిలో 3,439 మంది ఓటర్లకు 12, వెలిగొండలో 1,628 మంది ఓటర్లకు 10, వ్యాసాపురంలో 1,252 మంది ఓటర్లకు 10 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు బి.వి.రవిప్రసాద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో శంకర్, ఈవోఆర్డీలు సతీష్‌కుమార్, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణవీధిలో ఎల్లమ్మతల్లి నూతన కట్ట నిర్మాణం ఆవిష్కరణ

**పామిడి- సూర్య వాస్తవం :** స్థానిక పామిడి పట్టణలోని బ్రాహ్మణవీధిలో వెలసిన ఎల్లమ్మతల్లికి నూతనంగా కట్టను టిడిపి సీని యర్ నాయకుడు, స్టోర్ డీలర్ అప్పన్న గారి కుమార్ ఆధ్వర్యంలో నిర్మించారు. మంగళవారం కాలనీవాసులందరూ కలిసి నూతన ఉత్సాహంతో అమ్మవారికట్ట ఆవిష్కరణ సందర్భంగా బోనాలతో వచ్చి పసుపు కుంకుమ గాజులు నూతన వస్త్రములతో అమ్మవారిని అలంకరించి, పూజలు చేశారు. కాయ కర్పూరములతో హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. తదుపరి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొల్లు శ్రీనివాసరెడ్డి, డీలర్ కుమార్, పెద్దరంగనాయకులు, భాస్కర్, ఎర్రిస్వామి, నారాయణస్వామి, చిరంజీవి, ధన, ఆంజనేయులు, సుబ్బు, రఘునాథరెడ్డి, బసవరాజు,రమేష్,కరెంటు రామకృష్ణ, బ్రాహ్మణవీది నివాసకులు తదితరులు పాల్గొన్నారు.





## వర్షం కోసం 5 గ్రామాల కాలినడక భజనలు

**పామిడి- సూర్య వాస్తవం:** సమృద్ధిగా వర్షం కురవాలంటూ ఒక్కపొద్దులతో నిష్టగారిస్టులై భక్తిశ్రద్ధలతో దేవరపల్లి గ్రామ భజన బృందం 5 గ్రామాల కాలినడక భజనలు నిర్వహించారు. పామిడి మండలంలోని దేవరపల్లి గ్రామానికి చెందిన భజన బృందం ఓబులాపురం ఖాదర్ పేట అనుంపల్లి ఇవాంపురం అయ్యవారిపల్లి గ్రామాలకు కాలిన డకతో దైవ కీర్తనలు పాటలు ఆలోచిస్తూ ఆయా గ్రామాల దేవాలయాలలో భజనలు నిర్వహిస్తూ స్వగ్రామమైన దేవరపల్లి ఆంజనేయస్వామి దేవాలయం చేరుకుని రాత్రంతా భజనలు చేశారు. వర్షం రాక కరువు ఏర్పడినప్పుడల్లా ఆ గ్రామ బృందం ఇలా ఐదు గ్రామాల సందర్శన చేయడం ఆలవాయితీగా వస్తూ ఉన్నదని, కాలినడక భజనలు చేసినప్పుడల్లా వర్షం తప్పకుండ కురుస్తుందని వారి నమ్మకం. ప్రతి గ్రామంలోనూ వారిని స్వాగతిస్తూ వారి పాదాలకు నిండు కడవ నీరు పోసి దర్శించుకున్నారు.

# సాంకేతిక సాగుకు..
# నాయుడుపేటలో మహా ఎక్స్‌పో!

**- రైతన్నకు ఆధునిక వ్యవసాయ పరికరాలు -- డ్రోన్లు, స్మార్ట్ టెక్నాలజీ, నూతన సాగు విధానాలపై ప్రత్యక్ష అవగాహన**

**- అధిక దిగుబడులు.. తక్కువ పెట్టుబడే లక్ష్యం। శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులతో ముఖాముఖి। ప్రతి రైతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: వ్యవసాయ శాఖ అధికారులు**






**నాయుడుపేట -సూర్య వాస్తవం :** వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా రైతులను తీర్చిదిద్దేందుకు నాయుడుపేటలో నిర్వహించనున్న అగ్రికల్చర్ ఎక్స్‌పో--2026కు సర్వం సిద్ధమైంది. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను పరిచయం చేయడంతో పాటు, నేటి సాంకేతిక యుగంలో వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకునే మార్గాలను ప్రత్యక్షంగా వివరించేందుకు ఈ ఎక్స్‌పోను ఏర్పాటు చేస్తున్నారు.వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు కారణమవుతున్న అధునాతన వ్యవసాయ యంత్రాలు, డ్రోన్ల సాంకేతికత, స్మార్ట్ సాగు పద్ధతులు, ఆధునిక పంట సంరక్షణ విధానాలు, నూతన పరికరాలు, పురుగుమందులు, సూక్ష్మ సేద్యం తదితర అంశాలను రైతులకు ఒకే వేదికపై పరిచయం చేయనున్నారు. వివిధ సంస్థలు తమ ఆధునిక పరికరాలను ప్రదర్శించడంతో పాటు వాటిని వ్యవసాయంలో ఏ విధంగా ఉపయోగించాలి, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటనే విషయాలను నిపుణులు రైతులకు తెలియజేయనున్నారు.

### రైతు ముంగిటకు శాస్త్రవేత్తల బృందాలు

అగ్రికల్చర్ ఎక్స్‌పో ప్రత్యేకతగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు తమ బృందాలతో హాజరై రైతులకు నేరుగా అవగాహన కల్పించనున్నారు. పంటలలో తెగుళ్ల గుర్తింపు, పురుగుమందుల సరైన వినియోగం, ఆధునిక సాగు పద్ధతులు, యాంత్రీకరణ, నీటి పొదుపు, పంటల ఉత్పాదకత పెంపు వంటి అంశాలపై రైతుల సందేహాలకు సమాధానాలు ఇవ్వనున్నారు.

ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల్లో పెరుగుతున్న సాగు ఖర్చులు, కూలీల కొరత, నీటి సమస్యలు వంటి సవాళ్లను అధిగమించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో దోహదపడుతుందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. సంప్రదాయ సాగు విధానాలతో పాటు అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా శ్రమను తగ్గించడంతో పాటు ఉత్పత్తి, నాణ్యత, ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉందని తెలిపారు.

### ప్రతి రైతూ రావాలి.. తెలుసుకోవాలి.. ఆచరించాలి

వ్యవసాయంలో వస్తున్న నూతన మార్పులను తెలుసుకునేందుకు రైతులకు ఈ ఎక్స్‌పో ఒక చక్కటి అవకాశమని అధికారులు తెలిపారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసే ఆధునిక పరికరాలను స్వయంగా పరిశీలించి, వాటి పనితీరును నిపుణుల ద్వారా తెలుసుకోవచ్చన్నారు. తమ పొలాలకు, పంటలకు అనువైన సాంకేతిక పద్ధతులపై నిపుణులతో చర్చించి తగిన సూచనలు పొందవచ్చని చెప్పారు."వ్యవసాయంలో మార్పు రావాలంటే రైతు సాంకేతికత వైపు అడుగులు వేయాలి. ఆధునిక పద్ధతులను అందిపుచ్చుకుంటేనే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చు" అని అధికారులు పేర్కొన్నారు.కావున నాయుడుపేట, పెళ్లకూరు, వెంకటగిరి పరిసర ప్రాంతాల రైతులు మాత్రమే కాకుండా జిల్లాలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

### అధికారుల పర్యవేక్షణలో భారీ ఏర్పాట్లు

అగ్రికల్చర్ ఎక్స్‌పో ఏర్పాట్లను సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ ఎం. నాగనాగార్జునసాగర్, నాయుడుపేట వ్యవసాయ అధికారి గణేష్, పెళ్లకూరు మండల వ్యవసాయ అధికారి విజయభారతి, వెంకటగిరి మండల వ్యవసాయ అధికారి అనసూయ, తిరుపతి జిల్లా వ్యవసాయ కార్యాలయానికి చెందిన ఏడీఏ ధనంజయరెడ్డి తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

ఎక్స్‌పో వేదిక -- సమయం

అగ్రికల్చర్ ఎక్స్‌పో--2026

సెప్టెంబర్ 2 ఉదయం 9 గంటల నుంచి

ఏఎల్‌సీఎం స్కూల్ క్యాంపస్, తుమ్మూరు రోడ్డు, నాయుడుపేట

### రైతన్నకు ఇదో అరుదైన అవకాశం!

ఆధునిక పరికరాలు చూడండి.. సాంకేతికత తెలుసుకోండి.. నిపుణులతో మాట్లాడండి.. సాగు పద్ధతులు మార్చుకోండి.. అధిక దిగుబడులు సాధించండి!

రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ అగ్రికల్చర్ ఎక్స్‌పోను ప్రతి రైతూ తప్పక సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు పిలుపునిచ్చారు



# ప్రజా భద్రతపై విస్తృత అవగాహన..
# జిల్లా వ్యాప్తంగా పోలీసుల కార్యక్రమాలు

**- మహిళలు,బాలికల భద్రత,సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన.**
**- గంజాయి,మాదకద్రవ్యాల నివారణపై ప్రజలకు చైతన్యం.**
**- రోడ్డు భద్రత, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై సూచనలు.**
**- డిజిటల్ అరెస్ట్,లోన్ యాప్స్, అనుమానాస్పద లింకులపై అప్రమత్తత**
**- స్థానిక సంస్థల ఎన్నికలు,వినాయక చవితి సందర్భంగా శాంతిభద్రతలపై అవగాహన**



**దొరవారిసత్రం -సూర్య వాస్తవం :**తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఐపీఎస్.ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాలలు,హాస్టళ్లు, గ్రామాలు, కాలనీలు,ప్రధాన రహదారుల్లో ప్రజలు, విద్యార్థులు, మహిళలు,వాహనదారులతో నేరుగా మమేకమై భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు.చంద్రగిరి బీసీ బాలికల హాస్టల్‌లో శక్తి టీమ్,మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆధ్వర్యంలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్,మహిళలపై నేరాలు, సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్,లోన్ యాప్స్, సోషల్ మీడియా



దుష్ప్రభావాలు,మాదకద్రవ్యాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. తిరుపతి రూరల్, నాయుడుపేట, ఎర్రావారిపాలెం, పేదకన్నలి తదితర ప్రాంతాల్లో గంజాయి,సైబర్ మోసాలు,మహిళల భద్రత, దొంగతనాల నివారణ,రోడ్డు భద్రత,హెల్మెట్ వినియోగంపై ప్రజలకు సూచనలు చేశారు.పల్లెనిద్ర, విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై స్థానిక సమస్యలను తెలుసుకున్నారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు,వినాయక చవితి సందర్భంగా శాంతియుత వాతావరణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112ను,సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930ను సంప్రదించాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మాట్లాడుతూ,నేరం జరిగిన తర్వాత స్పందించడం కంటే..నేరం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయడమే పోలీసుల లక్ష్యం. మహిళలు, బాలికలు,విద్యార్థులు సహా ప్రతి ఒక్కరి భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. సైబర్ నేరాలు,మాదకద్రవ్యాలు, మహిళలపై నేరాలు,రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం.ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.ఏ సమస్య ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

# న్యాయవాదులపై దాడులు ఆపాలి..రక్షణ చట్టం వెంటనే తేవాలి

**- కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు**




**దొరవారిసత్రం -సూర్య వాస్తవం :**న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు,వేధింపులకు అడ్డుకట్ట వేయాలని, న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సూళ్లూరుపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయవాదుల భద్రత విషయంలో ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్య ధోరణిని వీడి,వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. సోమవారం న్యాయవాదుల రక్షణ చట్టం సాధనలో భాగంగా సూళ్లూరుపేటలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక సూళ్లూరుపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నుంచి షార్ జంక్షన్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయవాదులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.న్యాయవాదులకు రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలి,న్యాయవాదులపై దాడులు అరికట్టాలి అంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వంపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించే ప్రజలకు అండగా నిలుస్తూ, న్యాయవ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న న్యాయవాదులకే రక్షణ లేకపోవడం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా న్యాయవాదులు మాటాడుతూ.. న్యాయవాదులు తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ ప్రజలకు న్యాయం అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.అయితే విధి నిర్వహణలో భాగంగా న్యాయవాదులు వివిధ రకాల ఒత్తిళ్లు, బెదిరింపులు, దాడులు,ఆటంకాలను ఎదుర్కొంటున్న పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులపై జరుగుతున్న ఈ ఘటనలను ఇకపై సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.న్యాయం కోసం పోరాడే న్యాయవాదులకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు న్యాయం ఎలా అందుతుంది?అని ప్రశ్నించారు.న్యాయవాదులు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ విధులు నిర్వర్తించే వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. అసాంఘిక శక్తులు,బెదిరింపులకు న్యాయ వాదులు భయపడకుండా తమ వృత్తిని గౌరవప్రదంగా కొనసాగించేలా కఠినమైన రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేక నిబంధనలతో కూడిన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు.

కేవలం హామీలతో కాకుండా, చట్టాన్ని అమలు చేసి న్యాయవాదుల భద్రతకు ప్రభుత్వం స్పష్టమైన భరోసా కల్పించాలని కోరారు. న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఆందోళనలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. న్యాయవాదుల ఐక్యతను ఎవరూ దెబ్బతీయలేరని, తమ హక్కులు,భద్రత కోసం ఎంతవరకైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.సూళ్లూరుపేటలో నిర్వహించిన ఈ ర్యాలీ ద్వారా న్యాయవాదులు తమ డిమాండ్‌ను ప్రభుత్వానికి బలంగా వినిపించారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావడం, న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టడం,విధి నిర్వహణకు పూర్తి భద్రత కల్పించడం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. పి.లక్ష్మయ్య (అధ్యక్షుడు)కె.ధర్మ ప్రసాద్ , (కార్యదర్శి), ఎన్.శ్రీనివాసులు, (వైస్ ప్రెసిడెంట్) ఎస్.శ్రీరాముల యాదవ్,ఎల్.గణపతి, చక్రవర్తి, ఆర్.రమేష్,శేషు,వి.విజయమ్మ,ఎండి నిశాంత్ సుల్తానా ఎల్ చలపతి సౌమ్య,మధుకర్ బి. శ్రావణ్ కుమార్, పుష్ప,కుమరన్ పాల్గొనడం జరిగింది

# మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు

**-డ్రంక్ అండ్ డ్రైవ్,ట్రిపుల్ రైడింగ్ పై,ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక నిఘా.**
**- 10 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో రూ.1,00,000 జరిమానా.**
**- మరో ట్రాఫిక్ ఉల్లంఘన కేసులో రూ.300 జరిమానా.**
**- మొత్తం రూ.1,00,300 జరిమానా.ఒక కేసులో 7 రోజుల కమ్యూనిటీ సర్వీస్**



**దొరవారిసత్రం -సూర్య వాస్తవం :**తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు,ఆదేశాల మేరకు,ట్రాఫిక్ డీఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై నిరంతరం చర్యలు చేపడుతున్నారు.ఇందులో భాగంగా ఈరోజు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 10 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి,ఒక్కో కేసుకు రూ.10,000 చొప్పున రూ.1,00,000 జరిమానా విధించారు.అలాగే మరో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కేసులో రూ.300 జరిమానా విధించడంతో మొత్తం రూ.1,00,300 జరిమానా విధించబడింది.వీటిలో ఒక కేసులో 7 రోజుల కమ్యూనిటీ సర్వీస్ విధించబడింది.జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు,మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం కేవలం ట్రాఫిక్ ఉల్లంఘన మాత్రమే కాదని,అది వాహనం నడిపే వ్యక్తి ప్రాణాలతో పాటు రోడ్డుపై ప్రయాణించే అమాయక ప్రజల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టే చర్య అని అన్నారు. ఒక్క క్షణం నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని జీవితాంతం విషాదంలోకి నెట్టే అవకాశం ఉందని,ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.మీ కుటుంబం మీ కోసం ఎదురుచూస్తుంది.అదే విధంగా రోడ్డుపై ప్రయాణించే ప్రతి వ్యక్తి కూడా సురక్షితంగా ఇంటికి చేరాలి.మద్యం సేవించి వాహనం నడపకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటించి మీ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడండి అని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని,ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్,డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం,హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి ప్రమాదకర ఉల్లంఘనలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

# రష్మిక మందన్న ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్..

# 'మైసా' రిలీజ్ డేట్ వచ్చేసింది!



## 'రాజా ది రాజా' (అమెజాన్ ప్రైమ్) మూవీ రివ్యూ!

రుత్విక్ – విశాఖ ధీమాన్ జంటగా నటించిన సినిమానే 'రాజా ది రాజా'. ఈ ఇద్దరికీ ఇదే మొదటి సినిమా కావడం విశేషం. అనిల్ బోయిడపు దర్శకత్వం వహించిన ఈ సినిమా, జులై 17వ తేదీన థియేటర్లకు వచ్చింది. థియేటర్స్ వైపు నుంచి పెద్దగా మెప్పించలేకపోయిన ఈ సినిమా, ఆగస్టు 21వ తేదీ నుంచి 'అమెజాన్ ప్రైమ్'లో స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగుతో పాటు ఇతర భాషల్లోను అందుబాటులోకి వచ్చింది. ఈ సినిమా కథేమిటనేది ఇప్పుడు చూద్దాం.

విశాఖపట్నంలో సత్యం (నరేశ్) ఒక డాక్టర్ గా చిన్న క్లినిక్ నడుపుతుంటాడు. భార్య .. కొడుకు 'రాజా' ( రుత్విక్) ఇదే అతని ఫ్యామిలీ. తన కొడుకు రాజా పెద్ద డాక్టర్ గా పేరు తెచ్చుకోవాలనేది ఆయన ఆశ. అయితే రుత్విక్ కి ఫ్యాషన్ డిజైనర్ కావాలనే కోరిక బలంగా ఉంటుంది. ఆ విషయాన్ని తండ్రికి చెబితే ఒప్పుకోడని భావించిన ఆయన, మెడికల్ కాలేజ్ కి వెళ్లి వస్తున్నట్టుగా నటిస్తుంటాడు. ఫ్యాషన్ డిజైనర్ గా జాబ్ సంపాదించి ఆ దిశగా ముందుకు వెళుతుంటాడు. తాను డిజైన్ చేసిన డ్రెస్ లతో ఫ్యాషన్ షోలో పాల్గొనే ఒక అందమైన అమ్మాయి కోసం ఆయన అన్వేషిస్తూ ఉంటాడు. ఈ నేపథ్యంలోనే ఆయనకి 'ఆద్య' అనే ఒక యువతి తారసపడుతుంది. తన సహాయకురాలైన కుమారితో కలిసి, కొత్తగా ఆమె వైజాగ్ వచ్చిందనే విషయం రాజాకి అర్థమవుతుంది. తాము వచ్చింది 'మహీగఢ్' అనే ప్రాంతం నుంచి అంటూ ఆమె ఒక యువరాణిలా మాట్లాడినప్పటికీ, రాజా పెద్దగా పట్టించుకోడు. 'ఆద్య'ను ఫ్యాషన్ షోకి ఒప్పించాలనే విషయంపైనే అతని దృష్టి ఉంటుంది. ఈ విషయంపై ఆద్యా చుట్టూ తిరుగుతూనే ఆమెపై రాజా మనసు పారేసుకుంటాడు. ఆమె కూడా అతని వ్యక్తిత్వం పట్ల ఆకర్షితురాలవుతుంది. ఇలాంటి పరిస్థితులలోనే రాజా తనని మోసం చేశాడనే విషయం సత్యానికి తెలుస్తుంది. అతనికి డాక్టర్ కావాలనే ఆలోచన లేదనీ, ఫ్యాషన్ డిజైనర్ గా స్థిరపడాలనే ఆలోచన చేస్తున్నాడని అర్థమవుతుంది. అదే సమయంలో 'ఆద్య' ఒక ద్వీపానికి చెందిన యువరాణీ అనీ, బయట ప్రపంచం నిజంగానే ఆమెకి కొత్త అనే సంగతి రాజాకి తెలుస్తుంది. దాంతో అతను ఆద్యాను వెతుక్కుంటూ వెళ్లి ఆమె రాజ్యంలో అడుగుపెడతాడు. అక్కడ అతనికి ఎదురయ్యే అనుభవాలు ఎలాంటివి? అనేదే కథ.




నటి రష్మిక మందన్న అభిమానులకు గుడ్‌న్యూస్. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' విడుదల తేదీ ఖరారైంది. ఈ ఏడాది నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం మంగళవారం ప్రకటించింది. దర్శకుడు రవీంద్ర పుల్లె తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని 'అన్‌ఫార్ములా ఫిల్మ్స్' నిర్మిస్తోంది. సోషల్ మీడియా వేదికగా విడుదల తేదీని ప్రకటించిన చిత్రబృందం.. రష్మికను ఇంతకుముందెన్నడూ చూడని కొత్త రూపంలో ప్రేక్షకులు చూడబోతున్నారని పేర్కొంది. ఇటీవల 'మైసా' షూటింగ్‌లో కీలకమైన అండర్‌వాటర్ యాక్షన్ సీక్వెన్స్‌ను పూర్తి చేశారు. రష్మిక పాల్గొన్న ఈ సన్నివేశం చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని తెలుస్తోంది. ఈ విషయాన్ని నిర్మాత అజయ్ సాయిపురెడ్డి కూడా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. కేరళలోనూ సినిమా కోసం సుదీర్ఘ షెడ్యూల్‌ను చిత్రబృందం పూర్తి చేసింది. ఈ షెడ్యూల్‌లో భారీ యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించారు. స్టంట్ మాస్టర్ కెచా ఖంపక్డీ ఈ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేశారు. రష్మిక కూడా ఈ సన్నివేశాల్లో కీలకంగా పాల్గొన్నట్లు సమాచారం. 'మైసా'లో రష్మిక గిరిజన గోండ్ యువతి పాత్రలో కనిపించనున్నారు. భావోద్వేగాలతో పాటు శారీరకంగా కఠినమైన యాక్షన్ సన్నివేశాలు చేయాల్సిన పాత్ర కావడంతో ఆమె ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు.

థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో నిర్వహించిన స్టంట్, కంబాట్ బూట్‌క్యాంప్‌లో ఆమె శిక్షణ పొందారు. రోజుకు ఎనిమిది గంటలకు పైగా సాధన చేసినట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సినిమాలో ఈశ్వరీరావు, గురు సోమసుందరం, రావు రమేశ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. శ్రేయాస్ పి.కృష్ణ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జేక్స్ బెజోయ్ సంగీతం సమ కూరుస్తున్నారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ ఆండీ లాంగ్ యాక్షన్ సన్నివేశాలను పర్యవేక్షిస్తున్నారు.



## కీరవాణి బలగంలోకి కోడలిగా..!

కావ్య కళ్యాణ్ రామ్.. ఈ పేరు చెబితే పెద్దగా తెలియకపోవచ్చు. కానీ, 'బలగం'సినిమాలో ప్రియదర్శి మరదలు అంటే అందరూ ఠక్కున గుర్తుపట్టేస్తారు. బాలనటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ 'మాసూద' లోనూ హీరోయిన్‌గా కుర్రకారును ఆకర్షించింది. ఈ సినిమాల సంగతి కాస్త పక్కనపెడితే కావ్య కళ్యాణ్‌రామ్ త్వరలో సంగీత దర్శకుడు కీరవాణి బలగంలోకి కోడలిగా అడుగుపెట్టనుందని తెలుస్తోంది. కీరవాణి తనయుడు, గాయకుడు కాలభైరవతో కావ్య ప్రేమలో ఉందంటూ కొంత కాలంగా వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలను నిజం చేస్తూ తాజాగా తమ బంధంపై స్వయంగా క్లారిటీ ఇచ్చేసింది కావ్య. "మన జీవితంలోకి సరైన వ్యక్తి వచ్చినప్పుడు ప్రపంచం అంతా ఎంతో అందంగా కనిపిస్తుంది. కొందరు మన జీవితంలోకి అడుగుపెట్టాక, దేవుడు మనపై ఎంత ప్రేమ చూపిస్తున్నాడో అర్థమవుతుంది. నా సాధారణ రోజులను కూడా ఎంతో ప్రత్యేకంగా, సంతోషంగా మార్చినందుకు కాలభైరవకు ధన్యవాదాలు. నన్ను ఈ ప్రపంచంలోనే అత్యంత అదృష్టవంతురాలిగా భావిం చేలా చేశారాయన. తాను వద్దని పైకి చెప్పినా, నాకు డైట్ కోక్ కావాలనే విషయాన్ని ఆయన ముందే గ్రహిస్తారు. ఇద్దరి మధ్య ఉండే ఇలాంటి చిన్న చిన్న మధుర క్షణాలు జీవితాంతం కొనసాగాలని కోరు కుంటున్నా" అంటూ పోస్ట్ చేసింది.



# ఆఫ్ఘనిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు ఎంపిక..

# బుమ్రా రీఎంట్రీ, శ్రేయస్‌కే కెప్టెన్సీ

ఆఫ్ఘనిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టును ప్రకటించిన బీసీసీఐ
శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా, తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా కొనసాగింపు
గాయం నుంచి కోలుకుని జట్టులోకి తిరిగి వచ్చిన జస్‌ప్రీత్ బుమ్రా

బుమ్రాతో సహా నలుగురు ఆటగాళ్ల ఎంపిక ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుంది.సంజూ శాంసన్ పునరాగమనం.. హార్దిక్ పాండ్యాకు దక్కని చోటుఆఫ్ఘనిస్థాన్‌తో స్వదేశంలో జరగనున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మంగళవారం టీమిండియా జట్టును ప్రకటించింది. శ్రేయస్ అయ్యర్‌కే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించగా, తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. గాయం కారణంగా కొంతకాలంగా జట్టుకు దూరమైన స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌తో పునరాగమనం చేయడం అభిమానులకు శుభవార్త.అయితే, జస్‌ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, నితీశ్ కుమార్ రెడ్డిల ఎంపిక వారి ఫిట్‌నెస్ క్లియరెన్స్‌పై ఆధారపడి ఉంటుందని బీసీసీఐ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ సిరీస్‌కు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుండగా, సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో మ్యాచ్‌లు జరగనున్నాయి.జింబాబ్వే పర్యటనకు ఎంపిక కాని వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ తిరిగి జట్టులోకి వచ్చాడు. అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, శివమ్ దూబే, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్



చక్రవర్తి వంటి ఆటగాళ్లు జట్టులో తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. జింబాబ్వే పర్యటనలో భాగమైన ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్, అశోక్ శర్మ, మయాంక్ యాదవ్‌లకు ఈసారి చోటు దక్కలేదు. ఇక, హార్దిక్ పాండ్యాకు జట్టులో స్థానం లభిస్తుందన్న ఊహాగానాలకు తెరదించుతూ, సెలక్టర్లు అతడిని పరిగణనలోకి తీసుకోలేదు.




### గాయాల నుంచి కోలుకుని కీలక ఆటగాళ్లు

జూలైలో ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో గాయపడిన బుమ్రా, అప్పటి నుంచి ఆటకు దూరంగా ఉన్నాడు. ఇటీవల శ్రీలంకతో జరిగిన టెస్ట్ సిరీస్‌కు కూడా అతను దూరమయ్యాడు. అదేవిధంగా, ఇంగ్లండ్‌తో వన్డేలలో తొడ కండరాల గాయంతో బాధపడిన వాషింగ్టన్ సుందర్ కూడా తిరిగి జట్టులోకి రావడం బౌలింగ్ విభాగానికి బలాన్ని చేకూర్చనుంది. గతంలో మోకాలి గాయంతో టీ20 ప్రపంచకప్‌కు దూరమై, ఆ తర్వాత పునరాగమనం చేసిన హర్షిత్ రాణా, మళ్లీ గాయపడి ఇప్పుడు కోలుకుని జట్టులోకి ఎంపికయ్యాడు. అయితే వీరు ఫిట్‌నెస్ క్లియరెన్స్ సాధించాల్సి ఉంటుంది.

**ఆఫ్ఘనిస్థాన్‌తో సిరీస్‌కు భారత జట్టు:** శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), శివమ్ దూబే, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా.



## బుడ్డోడి విధ్వంసం

బెంగళూరు, భారత క్రికెట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ రికార్డుల మోత కొనసాగుతోంది. ఫార్మాట్‌తో సంబంధం లేకుండా విధ్వంసం సృష్టిస్తున్నాడు. మొన్న ఐపీఎల్‌లో, తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో అదరగొట్టిన వైభవ్ ఇప్పుడు దేశవాళీ క్రికెట్ టోర్నీ దులీప్ ట్రోఫీలో చరిత్ర సృష్టించాడు. సెంట్రల్ జోన్‌తో జరిగిన దులీప్ ట్రోఫీ సెమీఫైనల్లో ఈస్ట్ జోన్ తరఫున ఆడుతూ కేవలం 42 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. దీంతో దులీప్ ట్రోఫీ చరిత్రలో అత్యంత పిన్న వయసులో (15 ఏళ్ల 157 రోజులు) అర్ధశతకం సాధించిన ప్లే యర్‌గా లక్ష్మణ్ సింగ్ (1969లో 16 ఏళ్ల 23 రోజులు) పేరిట ఉన్న 57 ఏళ్ల నాటి రికార్డు ను బద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ గా బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీ.. వన్డే తరహా బ్యాటింగ్‌తో బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తన ఫియర్లెస్ బ్యా టింగ్‌తో మాజీ డా షింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్‌ను తలపించాడు. తనకే సాధ్యమైన భారీ సిక్సర్లతో బౌ లర్లకు చుక్కలు చూపించాడు. ఈ ఇన్నింగ్స్ లో అతను 81 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సర్ల తో 92 పరుగులు చేసి సెంచరీకి కేవలం 8 పరు గుల దూరంలో అవుటయ్యాడు. ఈ మ్యాచ్‌లో రెగ్యులర్ కెప్టెన్ ఇషాన్ కిషన్‌కు గాయం కావడంతో, కేవలం 15 ఏళ్ల వయసులోనే వైభవ్ స్టాండ్–ఇన్ కెప్టెన్‌గా బాధ్యత లు చేపట్టి జట్టును నడిపించాడు. ఈ మ్యాచ్ లో సెంచరీ చేయకపోయినా.. రెడ్ బాల్ క్రికె ట్‌లో ఆడే సత్తా తనకు ఉందని వైభవ్ సూ ర్యవంశీ చాటి చెప్పాడు. ఇదే తరహా దూకు డు కనబరిస్తే అతి త్వరలోనే వైభవ్ ఓపెనర్‌గా టీమిండియాలోకి ఎంట్రీ ఇవ్వనున్నా డు. మరోవైపు అభిమన్యు ఈశ్వరన్ కూడా అతనికి అండగా నిలిచాడు. 70 బంతుల్లో అతను 7 ఫోర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే మిగిలిన బ్యాటర్లు విఫల మవడంతో ఈస్ట్ జోన్ ఆధిక్యాన్ని సాధించలేకపోయింది. సరిగ్గా సెంట్రల్ జోన్ చేసిన 266 పరుగులకు అలౌట్ అయింది.

- ఘనంగా సన్మానం చేసిన రోటరీ క్లబ్ అధ్యక్షుడు మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి
- నేటి సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి మనిషి చిరిగిన చొక్కా అయిన ధరించి ఒక మంచి పుస్తకాన్ని కొనుగోలు చేసి విజ్ఞానాన్ని పెంపొందిం చుకోవాలి
- నిజ జీవితంలో కృషి నీ ఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుంది అన్న మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి

# ఉత్తమ గ్రంథాలయ లైబ్రేరియన్‌గా అవార్డ్ పొందిన నాదెండ్ల బాబ్జి



**జమ్మలమడుగు – సూర్య వాస్తవం:** పట్టణంలో ఉన్న గ్రంథాలయంలో లైబ్రేరియన్‌గా విధులు నిర్వహిస్తూ ఉత్తమ గ్రంథాలయ లైబ్రేరియన్‌గా అవార్డు పొందిన సందర్భంగా నాదెండ్ల బాబ్జిని ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మరియు జమ్మలమడుగు రోటరీ క్లబ్ అధ్యక్షుడు మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి దుశ్శాలువతో ఘనంగా సన్మానం గావించారు. ఈ సందర్భంగా వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో పాఠకులకు ఉత్తమ సేవలు అందిస్తూ గ్రంథాలయ( విజ్ఞాన బాండాగారాల) ప్రాధాన్యతను మరింత విస్తరింపచేస్తూ అందరి మన్ననలు పొంది ఉత్తమ గ్రంథాలయ లైబ్రేరియన్‌గా సేవలందించినందుకు గాను ఉన్నతాధి కారులు చేతుల మీదుగా ఉత్తమ అవార్డ్ పొందినందుకు చాలా సంతోషంగా ఉంది అని కొనియాడారు.ప్రస్తుత పరిస్థితుల్లో, సామాజిక మాధ్యమాల ప్రాధాన్యత ఎక్కువ సంతరించుకున్నప్పటికి విజ్ఞాన బండాగారాల ప్రాధాన్యతను తగ్గిపోకుండా అందుకు అనుగుణంగా పాఠకులు వచ్చి సద్వినియోగం చేసుకునేలా తీర్చిదిద్దిన వ్యక్తి అని కొనియాడారు. ఏది ఏమైనా ప్రస్తుత రోజుల్లో ప్రతి మనిషి చినిగిన చొక్కా అయిన ధరించు కానీ ఒక మంచి పుస్తకాన్ని కొనుగోలు చేసి చదువుకుంటే విజ్ఞాన వంతులు అవుతారని తెలిపారు.గ్రంథాలయ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలి అన్నారు.నేటి సమాజంలో ప్రతి ఒక్కరు తాను విధి నిర్వహణలో ఏ స్థాయిలో ఉన్న అంకితభావంతో పనిచేస్తూ పోతే ఉత్తమ అవార్డు పొందడం సులభం అన్నారు.కృషి నీ ఆయుధం అయితే విజయం మన బానిస అవుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో గండికోట చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ వై.చంద్ర శేఖర్ రెడ్డి,రోటరీ క్లబ్ జోనల్ సెక్రటర్ కుండా భాస్కర్,డాక్టర్ యమ్.యల్. నారాయణరెడ్డి, శ్రీనివాసులు, తపాలా శాఖ అధికారి టి.వెంకటేశ్వర రెడ్డి,గ్రంథాలయ కమిటీ పెద్దలు అమీర్, చెన్నారెడ్డి, మధు,మనోహర్ రెడ్డి,కె పార్థ సారథి, సంజీవ రాయుడు, టి.లక్ష్మీ రెడ్డి,పద్మ నాభం మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొర్రపాడు ,కోడి గాండ్లపల్లె గ్రామాల్లో ' పొలం పిలుస్తోంది'

- ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలి ఎడి ఏ కె రామమోహన్ రెడ్డి
- పోలం కలిగి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ ఐడి పొందాలి మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి



**ముద్దనూరు – సూర్య వాస్తవం:** మండలంలోని కొర్రపాడు మరియు కోడిగాండ్ల పల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఎడి ఏ కె రామ మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడి ఏ రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన అన్ని పంటలను తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి అన్నారు. పొలం కలిగి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ ఐడి పొందాలి అన్నారు. సిబ్బందిని అడిగి ఆయా గ్రామాల్లో సాగు అయిన పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులు పంట నమోదు చేసుకోవడం బాధ్యతగా భావించాలి అన్నారు. పంట నమోదు కాకపోతే ఏ పథకం వర్తించదు అన్నారు.పొలం కలిగి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ ఐ డి పొందాలి అన్నారు.అనంతరం గ్రామంలో సాగు చేసిన మొక్కజొన్న, ఉల్లి పంటలను పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు. గ్రామ రైతులు సకాలంలో వర్షాలు లేక బోరు బావుల్లో నీటి మట్టం తగ్గి పోయి పంటలకు సరిపడినంత నీరు అందక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు అంజనమ్మ శిరీష, గ్రామ రైతులు వి.కేశవ రెడ్డి, వై.శ్రీధర్ రెడ్డి, చెన్న కేశవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పై నమోదు చేసిన ఎఫ్ ఐ ఆర్ ను తొలగించాలి

**-ఏపీసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ (సీఎల్పి) డిమాండ్**



**రాయచోటి-సూర్య వాస్తవం:** జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ నుతొలగించాలని ఏపీసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ (సీఎల్పీ) కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇటీవల ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ నిర్వహించిన మైదానాన్ని కొందరు 'శుద్ధీకరణ' చేయడంపై రాహుల్ గాంధీ స్పందిస్తూ, వ్యతిరేక ఆలోచన అని విమర్శించారు. అంతమాత్రాన రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ఒక సామాజిక వర్గం మనోభావాలు దెబ్బతిన్నాయనే ఫిర్యాదుతో ఉత్తరాఖండ్ పోలీసులు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం దుర్మార్గపు ఆలోచన అన్నారు.ఈ కేసును రాజకీయ కక్షసాధింపు చర్యగా ఆయన అభివర్ణించారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం మాట్లాడిన రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కాంగ్రెస్ పార్టీ తరపునడిమాండ్ చేశారు. మంగళవారం తన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష నేతలు కూడా ఈ ఎఫ్ఐఆర్‌ను ప్రజాస్వామ్య విలువలకు పేర్కొంటూ తీవ్రంగా ఖండిస్తున్న విషయం ప్రజలందరికీ తెలిసిందే అన్నారు.

# తెలుగు సాహిత్యంలో ధృవతార 'పుట్టపర్తి'



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** తెలుగు సాహిత్య ఆకాశంలో పుట్టపర్తి నారాయణాచార్యులు ధ్రువతార అని ప్రొద్దుటూరు ఉప విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. మంగళవారం ఉదయం శివాలయం సర్కిల్లోని పుట్టపర్తి నారాయణా చార్యుల విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

పుట్టపర్తి సాహితీ పీఠం నిర్వహించిన పుట్టపర్తి 36 వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆ మహాకవి ప్రొద్దుటూరు మున్సిపల్ హైస్కూల్లో ఉపాధ్యాయుడిగా పని చేసి శివతాండవశీ వంటి మహా కావ్యాన్ని రచించడం మన భాగ్యమని కొనియాడారు. పుట్టపర్తి సాహితీ సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ ఆయన ఒక కారణజన్ముడని 12 ఏళ్ల వయసులోనే పెనుగొండ కావ్యాన్ని రచించి తన అసాధారణతో ప్రతిభతో 150 కావ్యాలు తెలుగు సాహిత్యానికి అందించిన ఆయన 14 భాషలలో విశేష ప్రతిభను చూపిన మహా మేధావి అని పేర్కొన్నారు. గత 36 సంవత్సరాలుగా పీఠం నెలగొల్పి జయంతి వర్ధంతులను నిర్వహిస్తూ ఆయన సాహిత్యాన్ని ప్రచారం గావి స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి శీను, కాశీవరకు వెంకటసుబ్బయ్య, బాలగంగాధర్ తిలక్, కాలే దేవానంద్, విద్యార్థి భాస్కర్, ఉదయగిరి శివరాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శివప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.

# ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి

**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,.ఆదేశాలతో మంగళవారం జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు వాహన తనిఖీలు చేపట్టారు.హెల్మెట్ వాడకపోవడం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల డ్రైవింగ్, రాంగ్ రూట్, అతివేగంతో పాటు లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు.ప్రజల ప్రాణరక్షణ, పటిష్టమైన రహదారి భద్రతే లక్ష్యంగా చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ ప్రతి రోజు నిరంతరాయంగా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు.వాహనదారులు విధిగా అన్ని ట్రాఫిక్ నిబంధనలు పాటించి తీరాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, ప్రజలు పోలీసులకు సహకరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ట్రాఫిక్ సిఐ కృష్ణారెడ్డి తోపాటు సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**-శిబ్యాలలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు సరోజమ్మ చేతులమీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ**



**రాయచోటి-సూర్య వాస్తవం:** రాష్ట్ర రావాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు రాయచోటి మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కేంద్రమైన శిబ్యాలలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు సరోజమ్మ మంగళవారంటీడీపీ గ్రామ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్,యూనిట్ ఇన్‌చార్జులు, బూత్కన్వీనర్లతో కలిసివృద్ధులకు,వితంతువులకు, వికలాంగులకు ఎన్టీ ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేశారు.ఈసందర్భంగా సరోజమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు న్యాయకత్వం కత్వం లో రాష్ట్ర ప్రభుత్వం పేదలు, వృద్ధులు,వికలాంగులు,వితంతువులుఇతరఅర్హులైనలబ్ధిదారుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆమెతెలిపారు.పేదలజీవితాల్లో ఆర్థిక భరోసాకల్పించ డమే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం ప్రధానఉద్దేశ్యం అని చెప్పారు .అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పెన్షన్ సకాలంలో అందేలా చూడటం మనందరి బాధ్యతఅన్నారు. రాయచోటినియోజకవర్గంలో మంత్రిమండలి పల్లి రాంప్రసాద్ రెడ్డిఆధ్వర్యంలో సుమారు 1000 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చురుగా సాగుతున్నాయని ఆమె చెప్పారు.నియోజకవర్గప్రజాసమస్యలనుతెలుసుకునేందుకు మంత్రి నేరుగా క్యాంప్ కార్యాలయంలోఎన్నో ప్రజా దర్బార్‌లు నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించిన సత్తా ఉన్న ఏకైక నాయకుడుమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు

# బాలికల భద్రతపై అవగాహన సదస్సు

**-భద్రత కోసం ఫోన్లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి**
**-అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**



**రాయచోటి-సూర్య వాస్తవం:** మదనపల్లెలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం 'బేటీ బచావో – బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిషేధం, బాలికల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాఎస్పీ ధీరజ్ కునుబిల్లి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ... బాల్య వివాహాలకు, మైనర్లపై అఘాయిత్యాలకు పాల్పడిన వారిపై, బాల్య వివాహ రద్దు చట్టం, పోక్సో చట్టం కింద కఠిన శిక్షలు ఉంటాయన్నారు. బాలికలు ఆపద సమయంలో 1098, 181, 112 నెంబర్లకు డయల్ చేయాలని, భద్రత కోసం తమ ఫోన్లలో 'శక్తి యాప్' డౌన్‌లోడ్ చేసుకోవాలనిసూచించారు. క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు ఎస్పీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సదస్సు లో ఐసిడిఎస్ పీడీ హైమావతి, ప్రిన్సిపాల్ మోహన్ కుమార్, సీఐ మహమ్మద్ రఫీ, ఎస్బి సీఐ యు. సదాశివయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు

- ముున్సిపల్ కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్
- పారదర్శంగా ఎన్టీఆర్ సామజిక భద్రత పింఛన్ పంపిణి
- ప్రతి నెల రూ 6 కోట్లా 21 లక్షల నగదు పేదలకు పంపిణి



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. మంగళవారం స్థానిక ఆరవ వార్డు సచివాలయం పరిధిలో ఉన్న డ్రైవర్ కొట్టాల ప్రాంతంలో జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా సామజిక భద్రత పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని కమీషనర్ శ్రీనివాస విశ్వనాథ్ తనిఖీ చేసి లబ్ధిదారులతో మాట్లాడారు. సందర్భమగా కమీషనర్ మాట్లాడుతూ ప్రొద్దురూరు పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణి కార్యక్రమం పారదర్శంగా జరగాలని, ప్రభుత్వ నిబంధనలు మేరకు లబ్దిదారులకు ఇంటివద్దే పింఛను బట్వాడా చెయ్యాలని అలాగే లబ్ధిదారులతో సిబ్బంది మర్యాదగా మాట్లాడాలని అన్నారు. ప్రొద్దుటూరులో దివ్యంగులకు, డప్పు కళాకారులకు, మత్సకారులకు, తలసీమియా వ్యాధిగ్రస్తులకు, గీత కార్మికులకు, చేనేత కార్మికులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, వృద్దులకు, కిడ్నీ, లివర్ వ్యాధిగ్రస్తులకు ఇలా 20 రకాల సామజిక భద్రత పింఛనలు సుమారు 14094 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ 6 కోట్లా 21 లక్షలు నగదు పంపిణి చేస్తున్నామని కమీషనర్ అన్నారు. ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించడానికి అలాగే , ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రజలలోకి తీసుకెళ్లందుకు ప్రొద్దుటూరు పురపాలక సంఘం కృషి చేస్తుందని కమీషనర్ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. కార్యక్రమంలో కమీషనర్ దివ్యంగులైన మహబూబుకు, సుబ్బారాయుడుకు పింఛను నగదు అందించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

# కడపలో రంచనుగా పింఛన్ల పంపిణీ

**కడప– సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కడప నగరంలోని 19, 20 మరియు 21 డివిజన్లలో అర్హులైన లబ్ధిదారులకు మంగళవారం పింఛన్లు పంపిణీ చేశారు.టీడీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సింగారెడ్డి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు శివశంకర్ రెడ్డి, కార్పొరేటర్లు ఫక్రుద్దీన్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, పేదలు మరియు వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు పేర్కొన్నారు.



## నేడు దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

### - వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర శ్రద్ధాంజలి కార్యక్రమం

**పామిడి- సూర్య వాస్తవం:** మండల వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులందరూ నేడు బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త వై వెంకట్రామిరెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి ఆదేశాల మేరకు పామిడి పట్టణంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గరకు ఉదయం 9:30 కు శ్రద్ధాంజలి ఘటించు కార్యక్రమానికి చేరుకోవాలని వైసిపి పట్టణ మండల కన్వీనర్లు నాగూర్ ఈశ్వరరెడ్డి, రామకృష్ణ నాయక్ విజ్ఞప్తి చేశారు. జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అనుబంధ సంఘాలు మాజీ వాలంటీర్లు డీలర్లు కో ఆప్షన్ సభ్యులు బూత్ కమిటీ నాయకులు సభ్యులు తదితరులు అందరూ తప్పకుండా శ్రద్ధాంజలి కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## కల్లూరు పంచాయతీ పారిశుధ్య కార్మికులకు రూ.2వేలు వితరణ

**గార్లదిన్నె- సూర్య వాస్తవం**

గార్లదిన్నె మండలంలోని కల్లూరు ఆర్ఎస్ గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్ధ్య కార్మికులకు ఎగువపల్లి సింహ 2000 రూపాయలు వితరణగా ఇచ్చారు. ప్రతి నెల 1వ తేదీన క్రమం తప్పకుండా 2000 రూపాయలు ఇస్తూ ఉన్నాడు. ఇలా ఇవ్వడం 25వ విడతగా కార్మికులకు పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులు నాలుగు నెలల నుంచి జీతాలు రానందుకు ధర్నాలు చేస్తూ నిరసన చేపట్టారు ఆ కార్యక్రమంలో కార్మికులకు ఎగువపల్లి సింహ సంఘీభావం తెలుపుతూ వాళ్లతో పాటు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ వేడుకలు

**బెళుగుప్ప- సూర్య వాస్తవం:** స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో మంగళవారం రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా నాయకుడు మల్లికార్జునకు అంగన్‌వాడీ కార్యకర్తలు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కట్టి తనపై అభిమానం చూపించిన అంగన్‌వాడీ కార్యకర్తలందరికీ మల్లికార్జున కృతజ్ఞతలు తెలిపారు. సోదర-సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను ప్రతి ఒక్కరూ సోదరభావంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సోదరీమణులందరికీ ఆయన రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దు

### వాహనదారులు, దుకాణదారులకు ఎస్సై శివప్రసాద్ సూచనలు

**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దర్శనానికి వచ్చే భక్తులు, స్థానిక ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సహకరించాలని బ్రహ్మంగారిమఠం ఎస్సై శివప్రసాద్ వాహనదారులు, దుకాణదారులకు సూచించారు.బ్రహ్మంగారిమఠం ఐదు రోడ్ల సెంటర్‌లో స్థానిక ఎస్సై శివప్రసాద్ పోలీసు సిబ్బందితో కలిసి దుకాణదారులు, వాహనదారులకు పలు సలహాలు, సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై శివప్రసాద్ మాట్లాడుతూ, ఐదు రోడ్ల సెంటర్‌లో వాహనాలను నిలిపే వారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.అలాగే ఐదు రోడ్ల సెంటర్‌లో వివిధ వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణదారులు ప్రజలకు, భక్తులకు రాకపోకలకు ఆటంకం కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.భక్తుల సౌకర్యం, ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించి సహకరించాలని ఎస్సై శివప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## సీఎం సారు...మా డబ్బులు మాకివ్వండి...

### - ఏపీజెఎసి ఉద్యోగుల నిరసన

**దొరవారిసత్రం -సూర్య వాస్తవం :** సీఎం సారు మా డబ్బులు మాకు ఇవ్వండి అంటూ మంగళవారం సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయం వద్ద ఏపీ జెఎసి ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు.ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 11 వరకు నోటీసులు, నల్ల బ్యాడ్జీలు, లంచ్ అవర్ నిరసనలు,రౌండ్ టేబుల్ సమావేశాలు జరుగుతాయి అన్నారు.సెప్టెంబర్ 1న సెల్ఫోన్ డిపి ల ద్వారా సీఎం సారు మా డబ్బులు మాకు ఇవ్వండి అనే నినాదంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. రెండవ దశలో సెప్టెంబర్ 15 నుండి 26 వరకు వర్క్ టు రూల్,సోషల్ మీడియా ప్రచారం,ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పిస్తారు. సెప్టెంబర్ 17న నల్ల కండవాలతో నిరసన, మానవహారం చేపడుతారు.సెప్టెంబర్ 23న కలెక్టరేట్ లు,ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.సెప్టెంబర్ 26న ఉద్యోగుల కుటుంబ సభ్యులతో కలసి మా డబ్బులు మాకు ఇవ్వండి అనే నినాదంతో భారీ ధర్నా కార్యక్రమాలు చేపడతారు.ఉద్యోగుల ఆత్మగౌరవం కాపాడడంతోపాటు పెండింగ్ డబ్బులు తక్షణం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. సమస్య పరిష్కారం కాకపోతే మూడవ దశలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఏపీ జేఏసీ ఉద్యోగులు హెచ్చరించారు

## టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**పామిడి - సూర్య వాస్తవం :** గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, పామిడి గుత్తి టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు ప్రతి నెల 1వ తేదీ ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పామిడి మండల సీనియర్ నాయకులు, గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కత్రిమల ప్రభాకరచౌదరి ఆధ్వర్యంలో మంగళవారం 8వ వార్డు నందు వృద్ధులకు వితంతులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు పెన్షన్లు పంపిణీ చేశారు. 13వ వార్డులో బొల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరముల పాలనలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి పెన్షన్ల లబ్ధిదారులకు క్లుప్తంగా వివరించారు ఈ కార్యక్రమంలో సచివాలయం అధికారులు, ప్రభాకరచౌదరి,8వ.వార్డు ఇన్చార్జ్ వెంకటేష్ చౌదరి, పట్టణ కార్యదర్శి చీమల రాము బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు దాసరి నిరంజన్, గంప మల్లయ్య, అశ్వర్థమయ్య తదితరులు పాల్గొన్నారు.






# అంతా మా ఇష్టం..!!

- విధులకు ఆలస్యంగా కదిరి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్లు
- రిజిస్ట్రేషన్ల కోసం గంటల తరబడి ప్రజల ఎదురుచూపులు
- ప్రైవేట్ వ్యక్తుల హవాపై అనేక అనుమానాలు.. అధికారుల పర్యవేక్షణ ఏదీ?

**శ్రీ సత్యసాయి బ్యూరో- సూర్య వాస్తవం:**

కార్యాలయానికి వచ్చే ప్రజలకు సకాలంలో సేవలు అందించాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు విధులకు ఆలస్యంగా హాజరవుతున్నారనే ఆరోపణలు కదిరి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై వినిపిస్తున్నాయి. దీంతో రిజిస్ట్రేషన్ల కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు గంటల తరబడి కార్యాలయంలో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సాధారణంగా ఉదయం విధులకు హాజరు కావాల్సిన సమయంలో ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్ కవిత కార్యాలయానికి చేరుకున్నప్పటికీ, కొం దరు జూనియర్ అసిస్టెంట్లు, అటెండర్ సకాలంలో హాజరు కాకపోవడంతో వారి సీట్లు ఖాళీగా కనిపించాయని సమాచారం. భూములు, ఇళ్లు, దాన విక్రయాలు తదితర రిజిస్ట్రేషన్ లావాదేవీల కోసం కదిరితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు ఈ కార్యాలయానికి వస్తుంటారు. ఉద్యోగుల ఆలస్యంతో తమ సమయం వృథా అవుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రైవేట్ వ్యక్తుల హవా?**

కార్యాలయంలో పనిచేసే ప్రభుత్వ సిబ్బందికంటే కొందరు ప్రైవేట్ వ్యక్తులే ముందుగా హాజరవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా కార్యాలయంలో కొంతకాలంగా కొనసాగుతున్న ప్రైవేట్ వ్యక్తుల పాత్రపై కూడా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన పనుల్లో ప్రైవేట్ వ్యక్తులు కీలకంగా వ్యవహరిస్తున్నారని, డాక్యుమెంట్ రైటర్లతో వారి వ్యవహారాలపై అధికారులు నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు. అదేవిధంగా రికార్డు గదిలోకి ప్రైవేట్ వ్యక్తులు వెళ్లి పాత రికార్డులను బయటకు తీసుకువస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ రికార్డుల భద్రత అత్యంత కీలకమైన అంశం కావడంతో, అనధికారిక వ్యక్తుల ప్రవేశంపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**అక్రమ వసూళ్ల ఆరోపణలపై విచారణ జరపాలి**

కార్యాలయంలో రోజుకు పెద్ద సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరుగుతున్న నేపథ్యంలో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ఆధారాలను అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది. అవినీతి లేదా అక్రమ వసూళ్లు నిజమే అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొన్ని నెలల క్రితం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కదిరి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. అయినప్పటికీ పరిస్థితుల్లో మార్పు కనిపించకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్ వివరణ**

ఈ విషయంపై ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్ కవితను సంప్రదించగా, ఓ మహిళా జూనియర్ అసిస్టెంట్‌కు చిన్న బిడ్డ ఉన్నందున ఆలస్యంగా వస్తానని తనను అడగడంతో అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. మరో జూనియర్ అసిస్టెంట్ మధు కూడా విధులకు వస్తూ ఉంటారని, ఆ రోజు ఆలస్యమైందని వివరించారు. ప్రైవేట్ వ్యక్తి రికార్డు గదిలోకి వెళ్లి రికార్డులు తీసుకువచ్చే విషయంపై స్పందిస్తూ.. తమ పర్యవేక్షణలోనే అతను రికార్డులు తీసుకువస్తారని, తాము చెప్పిన మేరకే లోపలికి వెళ్లి రికార్డులు తీసుకొస్తారని ఆమె తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు సకాలంలో సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ రికార్డుల భద్రత, సిబ్బంది హాజరు, ప్రైవేట్ వ్యక్తుల పాత్రపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్--2026లో

# అన్నమయ్య జిల్లా క్రీడాకారుల సత్తా

### క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్.

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం**

అమరావతి ఛాంపియన్‌షిప్--2026 రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లోఅన్నమయ్య జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. వివిధ క్రీడాంశాల్లో అత్యుత్తమ ప్రదర్శనతో జిల్లా కీర్తిని రాష్ట్ర స్థాయిలో చాటారు. వివిధ క్రీడాంశాల్లో రాణించిన క్రీడాకారులుబ్యాడ్మింటన్‌లో మోతుకూరి కళ్యాణి, కందుకూరి లక్ష్మీ సింధూర ద్వితీయ స్థానాలు సాధించి రజత పతకాలు పొందారు. బాక్సింగ్‌లో సిరివెలు నిఖిల్ దేవ్ నాయుడు ద్వితీయ స్థానం సాధించగా, అథ్లెటిక్స్‌లో జావెలిన్ త్రో విభాగంలో సుంకు గంగాధర్ ద్వితీయ స్థానం సాధించి రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు.క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్ పతకాలు సాధించిన క్రీడాకారులు తమ మెడల్స్‌తో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి తమ విజయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రీడాకారులను అభినందించి, వారి ప్రతిభను ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.





**క్రీడాకారులకు అవసరమైన సహకారం**

అమరావతి ఛాంపియన్‌షిప్--2026లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

**పతకాలు సాధించిన క్రీడాకారులు**

మోతుకూరి కళ్యాణి బ్యాడ్మింటన్ ద్వితీయ స్థానం
కందుకూరి లక్ష్మీ సింధూర బ్యాడ్మింటన్ ద్వితీయ స్థానం
సిరివెలు నిఖిల్ దేవ్ నాయుడు బాక్సింగ్ ద్వితీయ స్థానం
సుంకు గంగాధర్ జావెలిన్ త్రో ద్వితీయ స్థానం

ఈ కార్యక్రమంలో డీ ఎస్ డీ ఓ చంద్రశేఖర్, క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకే 'శక్తి టీమ్స్' ప్రాధాన్యం...!

### శక్తి యాప్ వినియోగంపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న మహిళా పోలీసులు
### బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా వ్యాప్తంగా శక్తి టీమ్స్ ముమ్మర తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీ ప్రాంతాలు, పాఠశాలలు, కళాశాలలను సందర్శించి మహిళలు, విద్యార్థినుల భద్రతపై అవగాహన కల్పించారు.

**శక్తి యాప్‌పై అవగాహన**

ఆపద సమయంలో శక్తి యాప్ ద్వారా పోలీసులను సంప్రదించే విధానం, యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే ప్రక్రియపై మహిళలు, విద్యార్థినులకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసుల సహాయం పొందాలని సూచించారు.

**హెల్ప్‌లైన్ నంబర్లపై ప్రచారం**

100 / 112 -- అత్యవసర పోలీస్ సేవలు 1098 -- చైల్డ్‌లైన్ 181 -- మహిళల హెల్ప్‌లైన్ ఈ హెల్ప్‌లైన్ నంబర్లను అవసరమైన సమయంలో వినియోగించుకోవాలని సూచించారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తత**

అపరిచిత కాల్స్, నకిలీ బ్యాంకు కాల్స్, ఓటీపీ , పిన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని శక్తి టీమ్స్ సూచించాయి. ఓటీపీ , పిన్ వంటి రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని అవగాహన కల్పించారు. అదేవిధంగా మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణ, డ్రగ్స్ దుష్పరిణామాలు, కుటుంబ సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉన్న ఫ్యామిలీ కౌన్సెలింగ్ సేవలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళల భద్రతకు భరోసా... శక్తి టీమ్స్ ఎల్లప్పుడూ మీకు అండగా నిలుస్తాయని మహిళా పోలీసులు తెలిపారు.

